ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
స్టేట్ విజన్
STATE VISION
మంగళవారం 26-05-2026 పేజీలు : 16

## నకిలీ పత్తి విత్తనాల ముఠా

# అరెస్ట్



30 కేజీల విత్తనాలు స్వాధీనం

4 పేజీలో...

## నారాయణపూర్ అడవుల్లో

# పేలుడు పదార్థాలు

భారీగా మావోయిస్టు ఆయుధాలు, స్వాధీనం

11 పేజీలో...



### ముఖ్యమంత్రి ని మర్యాదపూర్వకంగా కలిసిన బండి రమేష్



3 పేజీలో...



సెక్రటేరియట్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కలిసిన అమెరికన్ తెలుగు అసోసియేషన్ ప్రతినిధులు.

2026 జూలై 31 నుండి ఆగస్టు 2 వరకు అమెరికా మేరీల్యాండ్‌లోని నిర్వహించనున్న 19వ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఆటా) తెలుగు మహాసభలకు హాజరుకావాల్సిందిగా ముఖ్యమంత్రికి ఆహ్వానం. సీఎం ని కలిసిన అమెరికన్ తెలుగు అసోసియేషన్ అధ్యక్షుడు జయంత్ చల్లా, నేషనల్ కోఆర్డినేటర్ శరత్ వేముల, కాన్ఫరెన్స్ రీజినల్ కోఆర్డినేటర్ తిరుమల రెడ్డి, ఈశ్వర్ బండా, ప్రవీణ్ పాల్ రెడ్డి

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న

# 5 ట్రాక్టర్లు సీజ్



- కొయ్యూరు ఎస్ఐ వడ్లకొండ నరేష్
ఎస్ఐ 2 రజన్ కుమార్

మల్హర్, మే25 విజన్ ఆంధ్ర : మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామంలోని మానేరు నది నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఐదు ఇసుక ట్రాక్టర్లను కొయ్యూరు పోలీసులు

3 పేజీలో...

## మత్స్య సహకార సంఘం

# ఎన్నికల నామినేషన్ల స్వీకరణ

### -- ఎన్నికల అధికారి కోర్ర సురేష్

యాదాద్రి మే 25 వలిగొండ (విజన్ ఆంధ్ర) మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికల్లో భాగంగా సోమవారం మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైందని ఎన్నికల అధికారి కోర్ర సురేష్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.మే 25 నుండి 28 వరకు ఉ.11 గంటల నుండి 3 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ,మే 29న పరిశీలన మే 30న ఉపసంహరణ ఉంటుందని తెలిపారు. జూన్ 4వ తేదీన ఎన్నికలు నిర్వహిస్తామని అన్నారు రెండు నామినేషన్లు వచ్చాయని.



.సంఘంలో 258 మంది సభ్యులు ఉన్నారని అందరూ ఓటింగ్ లో పాల్గొంటారని పేర్కొన్నారు

# డీ సీల్టేషన్‌ను రద్దు చేయాలి

- సొసైటీల ద్వారా పాత పద్ధతిలోనే ఇసుక ర్యాంపుల నిర్వహణ జరపాలి.
- ఏజెన్సీ వనరుల ఆదాయాన్ని ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి కేటాయించాలి.
- తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్...

6 పేజీలో...



## అదనపు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ అమార్చలని ఏఏ ఈకి వినతిపత్రం



జన్నారం, మే 25 (విజన్ ఆంధ్ర) : అదనపు విద్యుత్ ట్రాన్స్ఫర్మర్ అమార్చలని కలమడుగు గ్రామ ప్ర జలు సోమవారం రోజున టిజిఎన్ పిడిసిఎల్ ఏఏ ఈకి వినతిపత్రాన్ని సమర్పించారు. జన్నారం మం డలంలోని కలమడుగు గ్రామ పరిధికి చెందిన 8 వా ర్డులో కోడూరు భూమన్న ఇంటి దగ్గర ఉన్న సింగిల్ ఫెస్ విద్యుత్ ట్రాన్స్ఫర్మర్ ఓవర్ లోడ్ కారణంగా ఫీజులు కొట్టేయడం, వైర్లు కాలిపోవడం తరుచు జ రగడం ములంగా నిరంతరం విద్యుత్ అంతరా యం కలిగి ఇబ్బందులు పడుతున్నామని గ్రామ పంచాయతీ పాలకవర్గం దృష్టికి తీసుకెళ్లిన శాశ్వత పరిష్కారం చూపలేదని ఆ వార్డు సభ్యులు ఎక్కుసి సత్తన్న అన్నారు. మరో అదనపు ట్రాన్స్ఫర్మర్ బి గించి ప్రజల కష్టాలను తీర్చరాలని కోరుతూ 8 వా ర్డు కాలనీ వాసులంతా కలసి ఏఏఈకి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సత్తన్న, లక్ష్మన్, నరేష్, గోపాల్, జగన్,మల్లేష్, కొ ముర‌ెల్లి, శ్రీనివాస్, అంజిత్, లక్ష్మీ నర్సయ్య, గంగ వ్వ, లక్ష్మీ, ప్రకాష్ వార్డు ప్రజలు తదితరులు ఉ న్నారు.

## ఈవీఎం గోడౌన్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



కడప,మే 25 (విజన్ ఆంధ్ర) సోమవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ భవన సముదాయంలోని ఈవీఎం గోడౌన్లను జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు.ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు నెలవారీ తనిఖీల్లో భాగంగా ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్ల పరిస్థితిని తనిఖీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ ఈ. శ్రీకాంత్ రెడ్డి, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న జిల్లా అదనపు సెషన్స్ జడ్జి సునీత రవీందర్ రెడ్డి

మల్యాల, మే 25 (విజన్ ఆంధ్ర): జగిత్యాల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ అంజనేయ స్వామి వారిని జగిత్యాల ఫస్ట్ అదనపు సెషన్స్ జడ్జి శ్రీమతి సి. సునీత రవీందర్ రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. సోమవారం ఆలయానికి చేరుకున్న జడ్జి దంపతులకు ఆలయ అధికారులు, అర్చకులు స్వాగతం పలికారు.

?ఆలయ సంప్రదాయం ప్రకారం అర్చకులు స్వస్తి వేదమంత్రాల నడుమ జడ్జి దంపతులను ఆలయంలోనికి ఆహ్వానించారు. అనంతరం వారు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు తీర్చుకున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు రామకృష్ణ.. జడ్జి దంపతులకు శేషవస్త్రం కప్పి, స్వామి వారి తీర్థప్రసాదాలను అందజేశారు.?ఈ కార్యక్రమంలో జిల్లా కోర్టు అధికారులు, టెంపుల్ సూపరింటెండెంట్ ఉపాధ్యాయుల చంద్రశేఖర్, టెంపుల్ ఇన్స్పెక్టర్ చెక్కిళ్ళ అశోక్ మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు

## బిఆర్ఎస్ సభ్యత్వ నమోదును ప్రథమ స్థానంలో నిలపాలి

స్టేషన్ ఘన్పూర్, మే 25, (విజన్ ఆంధ్ర): స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గాన్ని సభ్యత్వ నమోదు కార్యక్రమంలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలపాలని నియోజకవర్గ సభ్యత్వ నమోదు ఇంచార్జ్ నాగుర్ల వెంకన్న పిలుపునిచ్చారు. సోమవారం మున్సిపల్ కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సభ్యత్వ నమోదు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతీ గ్రామంలో నిర్వహించి ఆదర్శవంతంగా నిలవాలని అన్నారు. గతంలో ఏవైనా కారణాల వలన బిఆర్ఎస్ పార్టీకి దూరమైన వారు తిరిగి తమ సొంత గూటికి రావాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని తెలిపారు. ప్రతీ కార్యకర్త సైనికుల్లా పని చేసి కెసిఆర్ ను ముఖ్యమంత్రిని చేసుకుందామని అన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం పార్టీకి ఎంతో కీలకమని, గ్రామ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు ప్రతీ కార్యకర్త బాధ్యతగా తీసుకొని సభ్యత్వ నమోదు పూర్తి చేయాలని సూచించారు. అన్ని



మండలాల నాయకులు ఏక నాయకత్వంలో కలిసి పని చేస్తామని హామీ ఇవ్వడం ఎంతో సంతోషకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల సభ్యత్వ నమోదు సమన్వయ కమిటీ సభ్యులు, క్లస్టర్ ఇంచార్జిలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి సర్పంచ్

లింగాల గణపురం మే 25 (విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల గణపురం మండలం లోని నెల్లుట్ల గ్రామానికి చెందిన కుర్రేముల విజయలక్ష్మి మరియు నర్సింగ ఎల్లయ్య మరణించగా వారి నివాసానికి వెళ్లి వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులు పరామర్శించిన సర్పంచ్ నర్సింగ రామకృష్ణ ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్,కుర్రేముల మోహన్, వేణు, రమేష్, డాక్టర్ రాజమౌళి,ఎణజ చేర్మెన్ బత్తిని అశోక్ గౌడ్,వార్డ్ సభ్యులు కొయ్యడ అనిల్, కత్తి శ్రీవాణి,నల్ల అజయ్, నల్ల విల్సన్, బొజ్జం సునీత ప్రభాకర్, వంగ సతీష్ గౌడ్, బత్తిని వేణు గౌడ్, స్టాండింగ్ కమిటీ చైర్మన్ గుర్రం బాలరాజ్,మాజీ వీ్రా.ు.జ. గుర్రం యాదగిరి గౌరిగే మల్లయ్య ాజ సెల్ అధ్యక్షుడు నర్సింగ రమేష్,నాయకులు అంబాల యాదగిరి, బెల్లకొండ సోమనాధం,కొత్తకొండ గోవర్ధన్, దీకొండ



రాజు,జెగ్గం ఆనంద్, మారబోయిన వేణు, సతీష్,గంగాధర్, వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు

## ఆర్టీసీ ఔట్సోర్సింగ్ డ్రైవర్కు న్యాయం చేయాలి

టేకులపల్లి మే 25 (విజన్ ఆంధ్ర ). కొత్తగూడెం డిపో ఔట్సోర్సింగ్ బస్సు డ్రైవర్గా పనిచేస్తున్న టేకులపల్లి మండలం చంద్ర తండా గ్రామపంచాయతీ పరిధిలోని సూర్య తండాకు చెందిన ధరావత్ రవి విధి నిర్వహణలో జరిగిన రోడ్డు ప్రమాదంతో తీవ్రంగా గాయపడి ప్రస్తుతం మంచాన పడిన పరిస్థితి నెలకొంది. బాధితుడు తనకు ఆర్టీసీ యాజమాన్యం నుంచి సరైన సహాయం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.బాధితుడి వివరాల ప్రకారం, మార్చి 26వ తేదీన రోజంతా విధులు నిర్వహించి రాత్రి 9 గంటల సమయంలో ఇంటికి వెళ్లేందుకు సిద్ధమవుతుండగా, ఏ డి సి అధికారి డి ఎం ఆదేశాలు అంటూ అదనపు డ్యూటీగా భద్రాచలం వెళ్లాలని సూచించినట్లు తెలిపాడు. విధి నిర్వహణలో భాగంగా భద్రాచలం వెళ్లి తిరిగి కొత్తగూడెం వస్తుండగా మార్గమధ్యంలోని నవభారత్ సమీప కె సి ఎం బంకు వద్ద బస్సు ప్రమాదానికి గురైంది.ఈ ప్రమాదంలో రవికి రెండు కాళ్లకు తీవ్ర గాయాలు కావడంతో పాటు పొత్తికడుపులో కూడా గాయాలయ్యాయి. ఖమ్మంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందిన ఆయనకు రెండు కాళ్లకు శస్త్రచికిత్సలు చేయగా, కడుపులో చిన్న పేగు భాగాన్ని తొలగించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. చికిత్స కోసం ఇప్పటివరకు సుమారు రూ.10 లక్షల వరకు ఖర్చయిందని, ప్రస్తుతం ఆయన నడవలేని పరిస్థితిలో మంచాన పడి ఉన్నారని కుటుంబ సభ్యులు వాపోతున్నారు.భార్య, ఇద్దరు పిల్లలతో జీవనం సాగిస్తున్న రవి కుటుంబం పూర్తిగా ఆయన ఉద్యోగంపైనే ఆధారపడి ఉందని తెలిపారు. ప్రమాదం విధి నిర్వహణలో భాగంగా జరిగినప్పటికీ ఇప్పటివరకు ఆర్టీసీ యాజమాన్యం నుంచి సరైన ఆర్థిక సహాయం, భరోసా అందలేదని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు.ఈ నేపథ్యంలో ఉన్నతాధికారులు స్పందించి బాధిత డ్రైవర్కు తక్షణ ఆర్థిక సహాయం అందించడంతో పాటు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించి కుటుంబాన్ని ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



## వడదెబ్బ తగిలి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూత

జన్నారం, మే 25 విజన్ ఆంధ్ర) : వడదెబ్బ తగిలి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి కన్నుమూశా డు. జన్నారం గ్రామానికి చెందిన యాట ఇందయ్య (60) అనే కూలీ వడదెబ్బ తగిలి మృతి చెందాడు. సోమవారం రోజున మృతుని బంధువులు తెలిపిన వివరాల ప్రకారం ఇందయ్య గత రెండు రోజుల క్రి తం భవన నిర్మాణ కూలి పనులకు వెళ్లి పని చే స్తుండగా వడదెబ్బ తగిలి స్పృహ కోల్పోయాడ ని వెంటనే ఆయనను జన్నారంలోని హాస్పిటల్ కు తరలించి ప్రథమ చికిత్స చేసిన అనంతరం మెరు గైన వైద్యం కోసం జగిత్యాల హాస్పిటల్ కు తరలిం చామని తెలిపారు. అక్కడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందినట్లు వా రు తెలిపారు. మృతునికి భార్య దుబ్బరాజు తోపా టు గంగాధర్, జగన్ అనే ఇద్దరు కుమారులు ఉ న్నారని తెలిపారు..ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అజ్మీర కళావతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నందు నాయక్ లు బాధిత కుటుంబాన్ని పరామ ర్శించి ప్రభుత్వ పరంగా బాధిత కుటుంబాన్ని ఆ దుకుంటామని భరోసా ఇచ్చారు.





మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాలతో రుద్రారంలో

# బోరుబావి ప్రారంభం

మల్హర్, మే 25 విజన్ ఆంధ్ర : తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు గుండారం పోచమ్మ ఆలయ ప్రాంగణంలో నూతనంగా వేయించిన బోరుబావి, మోటారును సోమవారం రుద్రారం గ్రామ సర్పంచ్ చంద్రగిరి సంపత్, మల్హర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బడితల రాజయ్య కలిసి ఘనంగా ప్రారంభించారు. భక్తులు, గ్రామ ప్రజల నీటి సమస్యల పరిష్కారం కోసం ఈ బోరుబావిని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సంగెం రమేష్, వార్డు సభ్యులు మొత్కు సంధ్య మహేష్, కోమ్మెర విజయలక్ష్మి స్వామి, చంద్రగిరి అశోక్, గాదె గట్టయ్య, గాదె రాము, మాజీ వార్డు సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బహిరంగ రహస్యమైన ఉపాధిలో అక్రమాలు

- పని చేయకున్నా వేతన చెల్లింపులు

- అధికారుల ప్రమేయంతోనే జరుగుతున్నాయని ఆరోపణలు

నిర్మల్, మే 25 (విజన్ ఆంధ్ర) : నిర్మల్ జిల్లాలోని లక్ష్మణచంద మండలంలోని కొన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పథకం అవినీతి, అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ లా మారింది కొన్ని గ్రామాల్లో పై అధికారుల పేరుతో ఒక్కో కూలీ దగ్గర వారానికి 300 రూ. లు వసూలు చేస్తూ పై అధికారులకు ముట్టజెప్పి కొలతలు లేకుండా వేతనం వచ్చేలా చేస్తున్నామని అటు క్షేత్ర సిబ్బంది చెప్పడం ఇటు కూలీలు సైతం కొలతలు లేకుండా పై అధికారులకు ముడుపులు ముట్టకుండా ఎలా వేతనాలు ఇస్తారని ప్రశ్నించిన పాత్రికేయులతో వాగ్వాదానికి దిగడం ఉపాధి హామీలో అక్రమాలు బహిరంగ రహస్యమైపోయింది. పనిచేయకుండా కేవలం ఫోటోలు దింపి వేతనాలు వచ్చేలా చేస్తుండడంతో కూలీలు సైతం ఫీల్డ్ అసిస్టెంట్ ల చేతిలో కీలుబొమ్మల్లా మారిపోయారు. అటు విచారణకు వచ్చిన అధికారులు సైతం చేసిన పనిని కొలతలు చేయకుండా అక్రమాలకు వంత పాడుతున్న కూలీలను విచారించి చేతులు దులుపుకోవడం చూస్తే దొంగను వెళ్లి నువ్వు దొంగతనం చేస్తున్నావా అని అడిగినట్లుంది ఉంది. ప్రజలను తప్పుదారి పట్టిస్తున్న ఈ పథకంలో జరుగుతున్న అవినీతిని అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న

# 5 ట్రాక్టర్లు సీజ్

సోమవారం రాత్రి పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మానేరు రివర్ పరివాహక ప్రాంతం నుండి అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్నారనే ముందస్తు సమాచారంతో పోలీసులు నిఘా పెట్టారు. ఈ క్రమంలో నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని, వాటిపై కేసు నమోదు చేసి సీజ్ చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ తనిఖీల్లో కొయ్యూరు ఎస్ఐ నరేష్, ఎస్ఐ రజన్ కుమార్ , హెడ్ కానిస్టేబుల్ మల్లారెడ్డి, పోలీస్ కానిస్టేబుల్ మధు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ... ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి, ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నియోజకవర్గ పరిధిలో అక్రమ రవాణాపై నిరంతరం నిఘా ఉంటుందని స్పష్టం చేశారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించని ప్రజావాణి ఎందుకు

## బీజేపీ నాయకులు కవ్వ వేణుగోపాల్ రెడ్డి

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మే 25 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ప్రాంత ప్రజా సమస్యల పరిష్కరించని ప్రజావాణి ఎందుకు అని బీజేపీ నాయకులు కవ్వ వేణుగోపాల్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా సోమవారం రోజున ఐఓసీ బిల్డింగ్ ఎదుట నిరసన తెలిపారు. అనంతరం మాట్లాడుతూ ప్రజావాణిలో దరఖాస్తులు ఇస్తే సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటికి పరిష్కారం కాకపోవడం సిగ్గుచేటన్నారు. ఏ విషయంలో నైన జిల్లా కలెక్టర్ మరియు ఆర్డీవో కార్యాలయంలో కూడా ప్రజావాణి లో ప్రజా సమస్యలు ఏమాత్రం కూడా పరిష్కార కావడం లేదన్నారు.ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులను చెత్తబుట్టలో వేసే విధంగా ఉన్నాయని,ఎంతోమంది డివిజన్ నుండి హుస్నాబాద్ కు కష్టపడి ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని వస్తే ఇప్పటివరకు కూడా సంవత్సరాలు గడుస్తున్న పరిష్కారం కాలేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజా సమస్య ప్రజావాణిలో ఇస్తే అధికారులు జవాబు దారి తనం ఉండాలని చెప్పినారని కానీ




ఇప్పటివరకు అధికారుల యొక్క జవాబు లేదు పరిష్కారం లేదన్నారు.కాబట్టి వెంటనే ప్రజావాణిని చిత్తశుద్ధితో నిర్వహిస్తే ప్రజావాణి నడపాలని లేకుంటే ప్రజావాణిని తీసివేయాలని ప్రజల తరుపున డిమాండ్ చేశారు.రాష్ట్ర మంత్రి ప్రభాకర్ పట్టించుకోని వెంటనే ప్రజల సమస్యలు పరిష్కరించాలని కోరారు.

# నకిలీ పత్తి విత్తనాల ముఠా అరెస్ట్

## 30 కేజీల విత్తనాలు స్వాధీనం

బెల్లంపల్లి మే 25 విజన్ ఆంధ్ర : తాండూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నకిలీ పత్తి విత్తనాలను విక్రయిస్తున్న ముఠాను పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుంచి సుమారు 30 కేజీల నకిలీ పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకుని నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. మరో సూత్రధారి పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

బెల్లంపల్లి ఏసీపీ కిరణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం

నకిలీ పత్తి విత్తనాలు తరలిస్తున్నారనే పక్కా సమాచారంమేరకు తాండూర్ సీఐ దేవయ్య ఎస్సై ప్రసాద్, మండల వ్యవసాయాధికారి కొండలే సుప్మ సిబ్బందితో కలిసి ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. రోళ్లపాడు గ్రామం నుంచి రెచిని గ్రామానికి బైక్‌పై సంచిలో తరలిస్తున్న 30 కేజీల నకిలీ పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకున్నారు.

అరెస్ట్ అయిన వారిలో గోగర్ల మల్లేష్, ముక్క శ్రీకాంత్, గాండ్ల మహేష్, పిడుగు లక్ష్మణ్ లు ఉన్నారు

ప్రధాన నిందితుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లా చీరాలకు చెందిన తిరుమలశెట్టి రామకృష్ణ పరారీలో ఉన్నారు

నకిలీ పత్తి విత్తనాల వాడకం వల్ల భూమి సారవంతం తగ్గిపోవడంతో పాటు పంట దిగుబడులు దెబ్బతినే ప్రమాదం ఉందని ఏసీపీ హెచ్చరించారు....

రైతులు ప్రభుత్వ అనుమతి పొందిన విత్తనాలనే కొనుగోలు చేయాలని, లైసెన్సు పొందిన దుకాణాల్లోనే ఎరువులు, విత్తనాలు తీసుకుని రసీదులు భద్రపరచుకోవాలని సూచించారు. గ్రామాల్లో ఎక్కడైనా నకిలీ విత్తనాల విక్రయాలపై సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని, సమాచారదారుల వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# మంచి నీటికోసం కలెక్టర్‌కు సిపిఎం నాయకుల వినతి..

ఇల్లందు, మే 25(విజన్ ఆంధ్ర) భగ భగ మండుతున్న ఎండలకు అల్లాడి పోతున్నాం కనీసం మా దాహార్తి తీర్చండి అంటు జిల్లా కలెక్టర్ కు ఇల్లందు మండలం సి ఎస్ పి గ్రామ పంచాయితీ పరిధిలోని దేవులపల్లి యాకయ్య నగర్ గుడిసె వాసులు వినతి పత్రం అందచేశారు. దీనికి కలెక్టర్ స్పందించి తక్షణమే సంబంధిత అధికార్లతో మాట్లాడి ప్రతిరోజు మంచినీళ్లు అందజేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని సిపిఎం మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ కుమార్ తెలిపారు. మన్యం మోహన్ రావు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ గత 8.సం. నుండి ఇండ్లు లేని నిరుపేదలు గుడిసెలు వేసుకొని జీవిస్తూ పలు మార్లు అధికార్లు, ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యే కి మౌలిక వసతులు కల్పించండని తెలియ జేయ్యడం జరిగింది. ఆయననూ గుడిసె వాసుల స్థితి మార లేదు.నేడు కలెక్టర్ ఆఫీస్ లో జరిగే ప్రజా వాణి కార్యక్రమం లో గుడిసె వాసులతో కలిసి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కాలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. దీనికి గాను కలెక్టర్ స్పందించినందుకు మండల పార్టీ ధన్యవాదములు తెలిపారు. మంచి నీటితో పాటు గుడిసె వాసులకు మౌలిక వసతులు కల్పించడమే కాక



అర్హులైన ప్రతి నిరుపేదలకూ ఇంటి నెంబర్, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ప్రభుత్వంను కోరారు. ఈ కార్యక్రమములో పార్టీ నాయకులు సంతోష, వెంకన్న, సుజాత, కమల మరియు వైకుంఠం,మంగ, భవాని హామీనబీ, వెంకన్న, గోత్రియ, కోటమ్మ, హుస్సేన్, స్వరూప, ఎస్తేయేరు, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి నీ మర్యాదపూర్వకంగా కలిసిన... బండి రమేష్

కూకట్ పల్లి విజన్ ఆంధ్ర మే 25: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ టిపిసిసి ఉపాధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ సచివాలయంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు.బండి రమేష్ ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం కమ్మ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ముఖ్యమంత్రిని కలిసిన రమేష్ ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ముందుగా రమేష్ సీఎం రేవంత్ కి పూల బొకే ఇచ్చి శాలువా కప్పి సన్మానించారు. తనపై విశ్వాసముంచి కార్పొరేషన్ చైర్మన్ గా తనను నియమించినందుకు సీఎం కి రమేష్ కృతజ్ఞతలు తెలియజేశారు. సీఎం రేవంత్ రమేష్ ను అభినందించారు. రాష్ట్రంలోని కమ్మసంఘాలన్నింటిని ఏక తాటిపైకి తీసుకువచ్చి రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలని ఈ సందర్భంగా సీఎం సూచించారు. ఇచ్చిన పదవికి గౌరవం పెరిగేలా వన్నె తెచ్చేలా వ్యవహరించాలని కార్పొరేషన్ ద్వారా సంఘంలోని పేదల అభివృద్ధికి వారిలో రాజకీయ చైతన్యం తెచ్చేందుకు కృషి చేయాలన్నారు. పేద ప్రజల అభివృద్ధికి సంక్షేమానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు అటు కార్యకర్తలను ఇటు కార్పొరేషన్ కు చెందిన ఆయాసంఘాలను, సభ్యులను సమన్వయం చేస్తూ ముందుకెళ్లాలని సీఎం సూచించినట్లు రమేష్ కి ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో కమ్మ కార్పొరేషన్ డిప్యూటీ చైర్మన్ పరుచూరి మురళి తదితరులు పాల్గొన్నారు



### పొట్లపల్లిలో ధాన్యం కొనుగోళ్లు త్వరగా పూర్తి చేయాలని

# రైతుల ధర్నా

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మే 25 : ధాన్యం కొనుగోలు చేయాలని కోరుతూ సోమవారం సాయంత్రం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పోట్లపల్లి గ్రామం రైతులు నిరసన ధర్నా నిర్వహించారు. రైతులకు బిఆర్ఎస్ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ నిర్లక్ష్యం వలనే రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ధాన్యం కొనుగోళ్ల ను వెంటనే వేగవంతం చేయాలన్నారు.అకాల వర్షాల వలన ధాన్యం తడిసి పోతాయాని,రైతులు కష్టం అంత ధార పోసి అనేక పెట్టుబడులు పెట్టి పంటను అమ్ముకుందామంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులు నెలల తరబడి వస్తుందన్నారు. అకాల వర్షాలు పడి చేతికి వచ్చిన పంటలు నష్టపోతమన్నారు.ఎప్పుడు వర్షం వస్తుందో అని రైతులు ఆందోళనకు గురవుతున్నారన్నారు.ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకొని కాలం గడుపుతున్నారు. ఇప్పటికే కొనుగోళ్లు పూర్తి కావలిసి ఉన్న పదిహేను రోజుల ఆలస్యం జరిగిందన్నారు.కనీసం ఇప్పటికైన కొనుగోళ్లను వేగవంతం చేయాలని ప్రభుత్వన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు అయిలేని మల్లికార్జున్ రెడ్డి గ్రామ సర్పంచ్ రాచపల్లి శ్రీనివాస్, నాయకులు యాస శ్రీనివాస్ కొమ్మెర నర్సింహా రెడ్డి, దేవసాని శ్రీనివాస్ రెడ్డి, రైతులు దుద్దుల లింగవ్వ, జిలా కనుకయ్య, మేడవేణి కనుకయ్య, సుంకరి శ్రీనివాస్, శంకర్ బాబు, తాటిపాముల తిరుపతి, కిషన్, తదితరులు రైతులు పాలుగోన్నారు

# ఎంఎంసీసీ క్రికెట్ అకాడమీ ప్రారంభం

## యువత క్రీడల్లో రాణించాలి: ఏసీపీ కిరణ్ కుమార్

బెల్లంపల్లి, మే 25 : బెల్లంపల్లి మండలం సుబ్బారావుపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎంఎంసీసీ క్రికెట్ అకాడమీని ఏసీపీ కిరణ్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్, దావా స్వాతి, నాయకులు దావ రమేష్, రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి ప్రభాకర్ లు ప్రారంభించారు ఈ సందర్భంగా ఎంఎంసీసీ క్రికెట్ అకాడమీ అధ్యక్షుడు నాతరి స్వామి మాట్లాడుతూ భవిష్యత్తులో బెల్లంపల్లి నియోజకవర్గం నుంచి జాతీయ స్థాయిలో రాణించే క్రీడాకారులను తీర్చిదిద్దే లక్ష్యంతో అకాడమీ పనిచేస్తుందని తెలిపారు. నియోజకవర్గ క్రీడా అభివృద్ధిలో ఎంఎంసీసీ క్రికెట్ అకాడమీ ముందంజలో ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. క్రీడలు శారీరక, మానసిక వికాసానికి దోహదపడతాయని తెలిపారు. భవిష్యత్తులో బెల్లంపల్లి నుంచి జాతీయ



స్థాయి క్రీడాకారులు ఎదగాలని ఆకాంక్షించారు.
ఈకార్యక్రమంలో కౌన్సిలర్ గాలి లత, నాయకులు గాలి శ్రీనివాస్, డికొండ రాజలింగు, కంకటి శ్రీనివాస్, న్యాయవాదులు నల్లుల సంగీత, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ దీపికల సమస్యలనుపరిష్కరించాలి

## - తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలోమజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు

తల్లాడ మండలం మే 25 విజన్ ఆంధ్ర : గ్రామ అభివృద్ధిలో పాటుపడే' గ్రామీణ ప్రాంతంలో పనిచేస్తున్న గ్రామీణ మహిళల అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న మహిళలను చైతన్యవంతం చేసేడ్వాక్రా సంఘాల గ్రామ దీపికుల సమస్యలను పరిష్కరించా లని కోరుతూ నాలుగో రోజు సోమవారం నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న దీక్షాశివరాన్ని తల్లాడ పట్టణంలోతెలుగుదేశం పార్టీ మండల నాయకులు సందర్శించి వారి సమ్మెకు సంఘీభావం తెలియజేసి వారికి మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయటంజరిగిందిలి
లిఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు శ్రీనివాసరావులి మాట్లాడుతూఅతి తక్కువ వేతనంతో పని చేస్తున్న గ్రామ దీపికల పట్ల రాష్ట్ర ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యపు వైఖరిని అవలంబిస్తుందని వేతనాలు పెంచకపోవడంతో పాటు శ్రమదోపిడికి గురిచేస్తున్నారని వారి యొక్క శ్రమని దోసుకుం టున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వేలాదిమంది గ్రామ దీపికలు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నాలుగో రోజుల నుంచి సమ్మె చేస్తున్న ప్రభుత్వం నుండి స్పష్టమైన హామీ ఇవ్వలేక పోవటం వారి శ్రమని గుర్తించకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమని వారు ఆవేదన వ్యక్తం చేశారు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వారి వేతనాలను పెంచాలని హెల్త్ పాలసీలు అమలు చేయాలని సీనియారిటీ ప్రాతిపదిక మీద సీనియర్ గ్రామ దీపికలను సీసీలుగా గుర్తించాలని హెచ్ఆర్సీ పాలసీని అమలు చేయాలని గౌరవ వేతనం కాకుండా వారికి కనీస వేతనం 20000మంజూరు చేయాలని గ్రామ దీపికలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారు ప్రభుత్వా న్ని డిమాండ్ చేశారు గ్రామ దీపికల యొక్క సమస్యలు పరిష్కరించేం తవరకు తమ న్యాయమైన డిమాండ్లను అమలు అయ్యేంతవరకు ఉ ద్యమిం చాలని ఆ ఉద్యమా నికి తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతును సంఘీభావాన్ని తెలియజే యడం జరుగుతుందని వారు తెలిపారు.
లిఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పట్టణ అధ్యక్షుడు మొక్క కృష్ణార్జునరావ్,ధూపాటి భద్రరాజు, తెలుగుదేశం పార్టీ బిల్లుపాడు గ్రామ శాఖ అధ్యక్షుడు నారపోగు ప్రసాద్ బాబు, గొల్లగూడెం టిడిపి గ్రామ శాఖ అధ్యక్షుడు చల్లనాగయ్య,
గ్రామ దీపి కుల మండల అధ్యక్షురాలు డి సుజాత ప్రధాన కార్యదర్శిసిహెచ్ జయలక్ష్మి కోశాధికారి సిహెచ్ కళావతి ఉపాధ్యక్షురాలు కే విజయలక్ష్మి సహాయ కార్యదర్శి ఎన్ అనసూయ పి నాగ ప్రసన్న కె వెంకట కృష్ణమ్మ ఆమని జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారులి

# కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల పట్ల చిత్తశుద్ధి లేదు : బీజేపీ

**-రైతు గోస.. బీజేపీ భరోసా.. యాత్రలో భాగంగా కుల్కచర్లలో కొనుగోలు కేంద్రాల్లో రైతు సమస్యలు తెలుసుకున్న రాష్ట్ర బీజేపీ ప్రతినిధుల బృందం.**

**- ధాన్యం కొనుగోలు చేపట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం.**

**- రాష్ట్ర వ్యాప్తంగా 30 శాతం కూడా కొనుగోలు చేయలేదని ఆరోపించిన నాయకులు**

కుల్కచర్ల, మే 25 (విజన్ ఆంధ్ర) : కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల పట్ల చిత్తశుద్ధి లేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న తీవ్ర ఆలస్యం, కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకుగాను భారతీయ జనతా పార్టీ చేపట్టిన రైతు గోస.. బీజేపీ భరోసా యాత్ర వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో కొనసాగింది. తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు నేతృత్వంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు బీజేపీ ప్రతినిధుల బృందం కుల్కచర్లలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి అక్కడ రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ధాన్యం కొనుగోళ్లపై రెండు నెలల క్రితమే ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగిందన్నారు. ప్రస్తుతం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కుప్పలు కనిపిస్తున్నాయన్నారు. కొనుగోళ్లు చేపట్టాలని రైతులు 15 రోజులుగా ఎదురుచూస్తున్నారని చెప్పారు. తాము వస్తున్నామని హడావుడిగా రాత్రికి రాత్రే వడ్లను కొనడం ప్రారంభించారని మండిపడ్డారు. ధాన్యం కొనుగోలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని దుయ్యబట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా 30 శాతం కూడా కొనుగోళ్లు చేయలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 80 శాతం కొనుగోళ్లు పూర్తి అయిందని చెప్పడం విడ్డూరంగా ఉ ందన్నారు. ఏ లెక్క ప్రకారం కొనుగోళ్లు 80 శాతం పూర్తి చేశారో ముఖ్యమంత్రి చెప్పాలన్నారు. శనగలు, పొద్దుతిరుగుడు వంటి పంటలను ప్రభుత్వం కొనుగోలు చేయడం లేదని చెప్పారు. దళారులు రైతుల



నుంచి ధాన్యాన్ని మూడు వంతులు కొనుగోలు చేస్తున్నారని వివరించారు. ప్రభుత్వం ప్రణాళిక లేకుండా కొనుగోళ్లు చేపడుతున్నారని ఆరోపించారు. కేంద్రాల దగ్గర సంచులు, టార్పాలిన్లు, హమాలీలు, మిల్లులకు తరలింపులో జాప్యం వంటి సమస్యలు స్పష్టంగా కనిపిస్తున్నాయన్నారు. ఒక క్వింటాలుకు 10 నుంచి 12 కిలోల తరుగు తీస్తున్నారని రైతన్నలే చెబుతున్నారు పేర్కొన్నారు. ప్రభుత్వం ఎకరాకు రూ. 6 వేల రైతు భరోసా ఇచ్చి తరుగు పేరుతో దోచేస్తున్నారు అన్నారు. ఒక చేత్తో ఇచ్చి మరో చేత్తో లాక్కుంటున్నారని ధ్వజమెత్తారు. రైతులకు హామీలు ఇచ్చి మోసం చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వానికి కనువిప్పు కలిగించడానికి ఈ యాత్ర చేపడుతున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి శాసనసభాపక్ష నేత శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి, శాసన మడలిపక్ష నేత ఏవిఎన్ రెడ్డి, ఎంపీలు శ్రీమతి డీకే అరుణ, ఈటల రాజేందర్, రఘునందన్ రావు, ఎమ్మెల్యేలు వెంకటరమణ రెడ్డి, రాకేశ్ రెడ్డి, డా. పాల్వాయి హరీశ్ బాబు, సూర్యా నారయణ గుప్త, రామారావు పటేల్, ఎమ్మెల్సీలు మల్క కొమరయ్య, సి. అంజి రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బస్వాపురం లక్ష్మీ నర్సయ్య, బీజేపీ వికారాబాద్ జిల్లా కన్వీనర్ కరణం ప్రహ్లాద రావు, బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతి కిరణ్ బూనేటి గారు పాల్గొన్నారు.

# ఎం ఆర్ పి ఎస్ , ఎం ఎస్ పి గోలనకొండ గ్రామ శాఖల ఎన్నిక

భువనగిరి మే 25(విజన్ ఆంధ్ర): యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆలేరు మండలంలోని గొలనుకొండ గ్రామంలో మాతమ్మ దేవాలయ ఆవరణలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ సంఘాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు, ఆలేరు మండల ఇంచార్జ్ నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షులు మండల కో ఇన్చార్జ్ కందుల నర్సింగరావు మాదిగ తెలిపారు. గొలనుకొండ గ్రామ ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ పి గ్రామ శాఖలు ఎన్నుకోవడం జరిగింది. గొలనుకొండ నూతన ఎం ఆర్ పి ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు తాండ్ర సుధాకర్ మాదిగ, ప్రధాన కార్యదర్శి భైరపాక సందీప్ మాదిగ అధికార ప్రతినిధి గందమళ్ళ ప్రసాద్ మాదిగ, ఉపాధ్యక్షులు మారుపల్లి రజనికాంత్ మాదిగ కార్యదర్శి భువనగిరి అయోధ్య మాదిగ సహాయ కార్యదర్శి భైరపాక ప్రకాష్ మాదిగ, కార్యవర్గ సభ్యులుగా ఎరుకల భాస్కర్ మాదిగ,మారుపల్లి



శ్రీకాంత్ మాదిగ, భైరపాక గణేష్ మాదిగ,చిట్యాల హరి మాదిగ సలహాదారులు గా ఎరుకల అశోక్ మాదిగ, గుజ్జం రాంచందర్ మాదిగ లు ఎన్నికయ్యారు. గొలనుకొండ ఎం ఎస్ పి గ్రామ శాఖ నూతన కమిటీ అధ్యక్షులు బాకీ రాములు మాదిగ, ప్రధాన కార్యదర్శి చందేపల్లి ఆనంద్ మాదిగ ఉపాధ్యక్షులు సుంచు అలెగ్జాండర్ మాదిగ, కార్యవర్గ సభ్యులుగా ముస్త్యాల మల్లయ్య మాదిగ,కాంద్రు ప్రభాకర్ మాదిగ,చండేపల్లి అశోక్ మాదిగ,మారుపల్లి పాండు మాదిగ,మారుపల్లి ప్రవీన్ మాదిగ లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఆలేరు మండల ఇంచార్జీ నల్ల చంద్ర స్వామి మాదిగ,
ఎమ్మార్పియస్ మండల అధ్యక్షులు ఆలేరు మండల కో ఇంచార్జీ కందుల నర్సింగ్ రావు మాదిగ, సీనియర్ ఎమ్మార్పియస్ నాయకులు భైరపాక బెంజిమెన్ మాదిగ, బాకీ రాములు మాదిగ, చందేపల్లి ఆనంద్ మాదిగ,సుంచు అలెగ్జాండర్ మాదిగ,ముస్త్యాల మల్లయ్య మాదిగ,కాంద్రు ప్రభాకర్ మాదిగ,చండేపల్లి అశోక్ మాదిగ,మారుపల్లి పాండు మాదిగ,మారుపల్లి ప్రవీన్ మాదిగ,తాంద్ర సుధాకర్ మాదిగ,భైరపాక సందీప్ మాదిగ,గందమళ్ళ ప్రసాద్ మాదిగ,మారుపల్లి రజనికాంత్ మాదిగ,భువనగిరి అయోధ్య మాదిగ ,భైరపాక ప్రకాష్ మాదిగ,ఎరుకల భాస్కర్ మాదిగ,మారుపల్లి శ్రీకాంత్ మాదిగ, భైరపాక గణేష్ మాదిగ,చిట్యాల హరి మాదిగ, సలహాదారులు గా ఎరుకల అశోక్ మాదిగ, గుజ్జం రాంచందర్ మాదిగ లు ఎన్నికయ్యారు.

## గొర్ల కాపరిపై అడవిపంది దాడి, కాలుకు తీవ్ర గాయం



జన్నారం, మే 25 (విజన్ ఆంధ్ర) : జన్నారం మండలంలోని చింతపల్లి గ్రామానికి చెందిన గొర్ల కాపరి పెంకర్ల మల్లేష్ పై అడవిపంది దాడి చేసి గాయాల పాలు చేసింది. ఈ సందర్భంగా సోమవారం రోజున మల్లేష్ మాట్లాడుతూ గొర్రెలను మేపేందుకు అడవి ప్రాంతం పక్కకు వెళ్లానని ఒక్కసారిగా అడవిపంది దాడి చేయడంతో పేద్దగా కేకలు వేశానని చుట్టు ప క్కల వారు రావడం వల్ల పంది పారిపోయిందని తె లిపారు. ఈ దాడిలో తన కుడి కాలు తొడపై తీవ్రం గా గాయం కావడంతో అక్కడికి వచ్చిన వారు తన ను జన్నారంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చి కిత్స చేయించారని తెలిపారు. అనంతరం ఆగ్రామ సర్పంచ్ పంజాల సురేష్ గౌడ్ మాట్లాడుతూ అడ విపంది దాడిలో గాయపడ్డ పెంకర్ల మల్లేష్ కు అట వీశాఖ అధికారులు నష్టపరిహారం చెల్లించి ఆదుకో వాలని కోరారు.

## గోదాములో ధాన్యం దిగుమతి ప్రక్రియను ఆకస్మికంగా తనికి చేసిన జిల్లా కలెక్టర్ కె.హైమావతి

కోహెడ విజన్ ఆంధ్ర మే 25: జిల్లాలో ధాన్యం కొనుగోలు వేగంగా జరుగుతుందని రైతులు సంయమనం పాటిస్తూ అధికారులతో సహకరించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి విజ్ఞప్తి చేశారు.సోమవారం కోహెడ మండలంలోని వెంకటేశ్వరపల్లి లోని ఆధునిక మార్కెట్ కమిటీ మరియు చేర్యాల పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ లోని గోదాములో ధాన్యం దిగుమతి ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనికి చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.జిల్లాలో ధాన్యం కొనుగోలు సజావుగా కొనసాగుతుందని వేగవంతం చేయడానికి మిల్లులకు కాకుండా అందుబాటులో ఉన్న గోదాం లో ప్రస్తుతానికి దిగుమతి చేస్తున్నామని తెలిపారు.కోహెడ లోని గోదాం వద్ద ధాన్యం ట్రాక్టర్ లైన్ చాలా పెద్దదిగా ఉన్నందున ప్రతి ట్రాక్టర్ కి టోకెన్ ఇచ్చి ఒక ప్రణాళిక ప్రకారం వేగంగా దిగుమతి చేసేలా పనిచేయాలని మార్కెట్ కమిటీ రెవెన్యూ అధికారులను ఆదేశించారు.అనంతరం చేర్యాల మార్కెట్ కమిటీ ని పరిశీలించి చేర్యాల ఏఎంసి లో ధాన్యాన్ని మొత్తం గోదాములో దిగుమతి చేసిన తర్వాతనే వేరే సెంటర్ ల నుండి వచ్చే



ధాన్యాన్ని దిగుమతి చెయ్యాలని సిబ్బందిని ఆదేశించారు.రైతులు పండించిన పంట చివరి గింజ వరకు కొనుగోలు చేస్తుందని హమాలీ లారీల కొరత ఉన్నందున వేగంగా జరగడం కోసం అధికార యంత్రాంగం శాయశక్తిలా పనిచేస్తుందని సంయమనం పాటిస్తూ సహకరించాలని జిల్లా రైతాంగానికి విజ్ఞప్తి చేశారు.

# డీ సీల్టేషన్ ను రద్దు చేయాలి

- సొసైటీల ద్వారా పాత పద్ధతిలోనే ఇసుక ర్యాంపుల నిర్వహణ జరపాలి.
- ఏజెన్సీ వనరుల ఆదాయాన్ని ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి కేటాయించాలి.
- తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్...

వెంకటాపురం మే25 (విజన్ ఆంధ్ర ) : ఏజెన్సీ అడవులలోని ఖనీజ సంపదను, సహజ వనరులను బడా కార్పోరేట్ శక్తులకు, పెట్టుబడుదారులకు తాకట్టు పెట్టి, ఆదివాసి గిరిజన అభివృద్ధి అంధకారం లోకి నెట్టేలా,కేంద్రంలోని బిజెపి రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీలో వ్యవహరిస్తున్నాయని, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జెజ్జరీ దామోదర్ అన్నారు. ఆలుబాక కేంద్రంలో జరిగిన తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం మండల మహాసభకు హాజరై మాట్లాడుతూ, దేశంలోని మోదీ ప్రభుత్వం తన మిత్రులైన అదానీ, అంబానీ, బడా పెట్టుబడిదారులకు లాభాలు చేకూర్చేందుకు, దేశంలోని అడవి ప్రాంతాలలో దాగి ఉన్న ఖనిజసంపదను కొల్లగొట్టేందుకు, వేల ఎకరాల అడవులను గుండు గుత్తాగా ధారధత్తం చేస్తున్నారని, తద్వారా ఏజెన్సీ 1/70,పేసా చట్టాలు,అటవీ సంరక్షణ,జంతు వన్య ప్రాణుల సంరక్షణ చట్టాలన్నీ నిర్వీర్యం అవుతున్నాయని అన్నారు. అటవీ సంపదను దేశ మూల వాసులకు, ప్రజలఅభివృద్ధికి ఉపయోగించి, ప్రజల జీవన ప్రమాణాలు మెరూపరచాల్సిన ప్రభుత్వాలు దేశంలోని బడా పెట్టుబడిదారుల లాభాల కోసం పనిచేసస్తూ దేశ ప్రజలను, ఆదివాసీల అస్తిత్వాన్ని కనుమరుగయ్యేలా పాలక ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నేటికీ ఆదివాసి గ్రామాలలో కనీస మౌలిక అవసరాలు (రోడ్లు,నీరు, కరెంటు,విద్య, వైద్యం )కల్పించడంలో ప్రభుత్వాలు విఫల మవుతున్నాయని, ఏజెన్సీ వనరుల ద్వారా వచ్చే ఆదాయాన్ని ఆదివాసులకు ఖర్చు చేయకుండా, రాష్ట్రంలోని ఇతర అవసరాల కోసం ఖర్చు పెడుతూ ఆదివాసీలను మోసం చేస్తున్నాయని అన్నారు. ఏజెన్సీ వనరుల ఆదాయాన్ని ఏజెన్సీ ప్రాంతా అభివృద్ధికి కేటాయించాలన్నారు. సీతారామ ప్రాజెక్టు పేరుతో వెంకటాపురం మండలంలో లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుకను దోపిడికి ప్రభుత్వ యంత్రాంగ దొంగలు పూనుక్కున్నారని, డి సిల్టేషన్ పేరు చెప్పి వెంకటాపురం మండలంలో అనుమతులు లేని సుమారు 15 కిలోమీటర్ల మేర గోదావరిలో ఇసుకను కొల్లగొట్టేందుకు అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఇసుక దోపిడి మాఫియాలు పూనుకున్నాయని, డీ సీల్టేషన్ వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోయి, మండలంలోని ఆదివాసి,ఇతర పేద రైతుల వ్యవసాయాలకు, త్రాగు, సాగు నీటికి ఇబ్బందులు ఏర్పడతాయని, భవిష్యత్ తరాలకు వారి జీవ వైవిద్యం ప్రమాద పరిస్థితుల్లోకి నెట్టవేయబడతాయని, వెంటనే డిసిల్టేషన్ ద్వారా ఇసుక రవాణా చేసే ప్రయత్నాలను రద్దుచేసి, పాత పద్ధతిలోనే సొసైటీల ద్వారా ఇసుక ర్యాంపులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఆదివాసి ప్రజానీకాన్ని ఏకం చేసి ప్రత్యక్ష పోరాటాలను నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం వెంకటాపురం నూతన మండల కమిటీని,అధ్యక్షులుగా పూనెం చందు, కార్యదర్శిగా కాపుల వెంకటేశ్వర్లును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంఘం మండల కమిటీ సభ్యులు,ఇర్ప శ్రీను, కుంజ నారాయణ, కొర్స వంశి, సోలం నరసింహాస్వామి, మిడం నాగేష్, మడకం చందర్రావు బొగ్గుల వెంకట నారాయణతదితరులు పాల్గొన్నారు.



## ఈద్గా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

### - మున్సిపల్ చైర్మన్ కు వినతి ఇచ్చిన మైనార్టీ నాయకులు

కొడంగల్, మే 25(విజన్ ఆంధ్ర ): రాబోయే బక్రీద్ పండగను పురస్కరించుకుని కొడంగల్ పట్టణం లోని ఈద్గా ను పరిశుభ్రంగా ఉంచాలని మైనార్టీ నాయకులు అన్నారు.కొడంగల్ పట్టణ మున్సిపల్ కార్యాలయంలో సోమవారం మున్సిపల్ చైర్మన్ నందరం ప్రశాంత్ కు ఎస్ఎం గౌసన్ ఆధ్వర్యంలో మైనార్టీ నాయకులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బక్రీద్ పండగ సందర్భంగా ముస్లిం సోదరులు ప్రార్థనలు చేసునుకోనేందుకు, పండగ ను ఆనందోత్సవాలతో జరుకొనేందుకు వీలుగా ఈద్గా పరిసరాలలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి బ్లీచింగ్ పౌడర్ చల్లాలన్నారు. మంచి నీటి సౌకర్యం కల్పించాలని కోరారు. అదే విధంగా జంతువుల వ్యర్థలను సకాలంలో తొలగించేందుకు ప్రత్యేక సిబ్బందిని నియమించాలని అన్నారు.పండగను ప్రశాంత వాతావరణం లో జరుకొనేందుకు మున్సిపల్ అధికారులు సహకరించాలని కోరారు. అందుకు చైర్మన్ సానుకూలంగా స్పందించి సహాయ సహకారాలు అందిస్తామని అన్నట్లు వారు తెలిపారు. కార్యక్రమం లో అఫ్రోజ్ ఖాన్, అసిఫ్ ఖాన్, సిరాజ్, సయ్యద్ హమీద్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ కార్మికులకు కానరాని కనీస సౌకర్యాలు..!

మహాదేవపూర్ మే 25 (విజన్ ఆంధ్ర) భూపాలపల్లి జిల్లా మహాదేవ మండలం కాళేశ్వరం గ్రామంలోని దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన శ్రీ కాళేశ్వర పుణ్యక్షేత్రంలో నిర్వహిస్తున్న శ్రీ సరస్వతి అంత్యపుష్కరాల నిమిత్తం చెత్త శుభ పరిచేందుకు పారిశుద్ధ కార్మికులు కాంట్రాక్ట్ బేస్ కింద తీసుకు రావడం జరిగింది వారికి కనీసం త్రాగడానికి కూడా కూలింగ్ వాటర్ కూడ ఇవ్వకుండా వారికి వాటర్ క్యాన్లను ఇచ్చి వాటిలో వాటర్ పట్టుకోండి అని వారిని తీసుకోని వచ్చిన కాంట్రాక్టర్ లు చెపుతున్నారని ఈ వేడికి క్యాన్లలో పట్టిన వాటర్ వేడి అయిన త్రాగే దుస్థితి వచ్చిందని దూర ప్రాంతం నుండి వచ్చి సరస్వతి పుష్కరాలకు చెత్త శుభ పరిచేందుకు వచ్చిన పారిశుద్ధ కార్మికులకు కనీస సౌకర్యం కూడా ఇవ్వడం లేదని కొందరు కాంట్రాక్టర్లు అదనంగా రాత్రిపూట కూడా పని చేయించుకుంటున్నారని ఆరోపిస్తూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..

# నూతన జర్నలిస్టు నాయకులకు నిర్మల్‌లో ఘన సన్మానం

నిర్మల్ :మే 25:విజన్ ఆంధ్ర : షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర నూతన కమిటీ ఎన్నికలలో ఏకగ్రీవంగా ఎన్నికైన నాయకులను నిర్మల్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

హైదరాబాద్‌లో ఇటీవల జరిగిన ఎన్నికలలో రాష్ట్ర ఉపాధ్యక్షునిగా కుంటోళ్ల వెంకటస్వామి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఈరోళ్ల పురుషోత్తం ఎన్నికయ్యారు. వీరిని నిర్మల్ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్ ఆధ్వర్యంలో శాలువాలు కప్పి సన్మానించడం జరిగింది.

ఈ సందర్భంగా బత్తుల రంజిత్ మాట్లాడుతూ, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల ప్రజల సమస్యలను ప్రభుత్వానికి చేరవేస్తున్న జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. వీరి సేవలను ప్రశంసిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

ఈ సన్మాన కార్యక్రమం ద్వారా సమాజంలో వెనుకబడిన వర్గాల ప్రజల పక్షాన నిలబడే జర్నలిస్టులను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నారు.



వీరి కృషి సమాజానికి ఎంతో అవసరమని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో భారతీయ సమతా సంఘం జిల్లా అధ్యక్షుడు మురళీధర్, మధుకర్, మునీశ్వర్, రావుల గంగన్న, అడ్డుగ బోసు, పోశెట్టి, రావుల వినేందర్, పురుషోత్తం, సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు నూతనంగా ఎన్నికైన వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# మహిళల ఆరోగ్య పరిరక్షణ, పోషకాహార లోపాల నివారణే లక్ష్యం

- మహిళా వారోత్సవాల్లో పోషకాహారంపై అవగాహన
- వంటల పోటీలు, రక్తహీనత పరీక్షలు నిర్వహణ

దౌల్తాబాద్, మే 25(విజన్ ఆంధ్ర): ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాల సందర్భంగా దుబ్బాక ప్రాజెక్ట్ పరిధిలోని ఇందుప్రియాల్ సెక్టార్ లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. మహిళల్లో పోషకాహారంపై అవగాహన పెంపొందించేందుకు వంటల పోటీలు నిర్వహించి, తక్కువ ఖర్చుతో అధిక పోషకాలు కలిగిన ఆహార పదార్థాలను తయారు చేయించి ప్రదర్శించారు. ఈ సందర్భంగా మహిళలు తమ వంటకాల విశిష్టత, పోషక విలువలను వివరించారు. అనంతరం లబ్ధిదారులతో కలిసి ఆరోగ్యకర జీవన విధానం, పోషకాహారం, మహిళల ఆరోగ్య పరిరక్షణపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో భాగంగా ఇందుప్రియాల్ పీహెచ్‌సీలో మహిళలకు రక్తహీనత పరీక్షలు నిర్వహించడంతో పాటు గర్భిణీలకు ఏఎన్‌సీ వైద్య పరీక్షలు చేపట్టారు. అదే విధంగా దౌల్తాబాద్ సెక్టార్ పరిధిలోని అన్ని గ్రామాల్లో మహిళా వారోత్సవాల షెడ్యూల్‌లో భాగంగా వంటల పోటీలు నిర్వహించి, పోషకాహారంపై అవగాహన కార్యక్రమాలు



చేపట్టారు. అనంతరం గృహ సందర్శనలు నిర్వహించి గర్భిణీ మహిళలకు సరైన ఆహారపు అలవాట్లు, ఆరోగ్య సంరక్షణ, గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు అందించారు. ఈ కార్యక్రమాల్లో ఐసీడీఎస్ సూపర్వైజర్లు గిరిజ, రేణుకాతో పాటు సంబంధిత సిబ్బంది, మహిళా లబ్ధిదారులు పాల్గొన్నారు. మహిళల ఆరోగ్య పరిరక్షణ, పోషకాహార లోపాల నివారణకు ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని నిర్వాహకులు తెలిపారు.

## క్రీడాకారులకు అల్పాహారం, మజ్జిగ పంపిణీ చేసిన మోడీ క్యాంటిన్ బీజేపీ నాయకురాలు నల్లుల సంగీత

బెల్లంపల్లి మే 25 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి ఎంఎంసీసీ క్రికెట్ అకాడమీ నూతన ప్రారంభోత్సవానికి విచ్చేసిన క్రీడాకారులకు మోడీ క్యాంటీన్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకురాలు నల్లుల సంగీత అడ్వకేట్ అల్పాహారం, మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. క్రీడాకారులకు అవసరమైన ప్రోత్సాహం అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, క్రీడాభిమానులు, యువకులు పాల్గొన్నారు.

# ప్రణాళిక బద్ధంగా నాలాల అభివృద్ధితో ముంపు రహిత నియోజకవర్గం

### గంపల బస్తీలో నాలా పనుల పరిశీలన..

### అధికారులపై ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఆగ్రహం

కుత్బుల్లాపూర్, మే 25 (విజన్ ఆంధ్ర): ప్రణాళికాబద్ధంగా నాలాల అభివృద్ధి చేపట్టి కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని పూర్తిస్థాయి ముంపు రహిత ప్రాంతంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పేర్కొన్నారు. సోమవారం 130వ డివిజన్ సుభాష్‌నగర్ పరిధిలోని గంపల బస్తీలో పర్యటించిన ఎమ్మెల్యే నిర్మాణంలో ఉన్న నాలా పనులను పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నాలాల నిర్మాణం ద్వారా వర్షాకాలంలో ముంపు తీవ్రతను గణనీయంగా తగ్గించడంతో పాటు ప్రాంత అభివృద్ధికి వేగం చేకూరుతుందని తెలిపారు. గత పన్నెండేళ్ళ



ుగా నియోజకవర్గ వ్యాప్తంగా ప్రణాళికాబద్ధంగా నాలాల అభివృద్ధి చేపట్టామని, ఇప్పటికే చాలా ప్రాంతాల్లో పనులు పూర్తయ్యాయని వెల్లడించారు."జీరో ముంపు" లక్ష్యంతో పూర్తి స్థాయి డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నామని, ప్రజలు వర్షాకాలంలో ఇబ్బందులు పడకుండా శాశ్వత పరిష్కార చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.

నాలా నిర్మాణ పనుల్లో పర్యవేక్షణ లోపం, పనుల్లో అలసత్వం ప్రదర్శిస్తున్న అధికారుల తీరుపై ఎమ్మెల్యే తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విస్తరణ పనులతో పాటు నిర్మాణ పనులను కూడా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ లావణ్య, ఇంజనీరింగ్ ఎస్ఈ సక్కుబాయ్, వివిధ శాఖల అధికారులు, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు పోలే శ్రీకాంత్, మైనారిటీ నాయకుడు షేక్ ఇస్మాయిల్, సీనియర్ నాయకులు బలరాం రెడ్డి, గుబ్బల లక్ష్మీనారాయణ, అడప శేషు, దుర్గారావు, రంగా, వెంకట్ రెడ్డి, రఘుశంకర్, ప్రసాద్, మణికంఠ, నదీమ్, నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవి దాహానికి బోనకల్‌లో శాశ్వత పరిష్కారం

**- మండల కేంద్రంలో 12 మంచినీటి ట్యాంకుల నిర్మాణానికి శ్రీకారం**

**- మండల ప్రజలకు చల్లని తాగునీరు అందించడమే లక్ష్యం**

**-బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ**

బోనకల్, మే 27 (విజన్ ఆంధ్ర): వేసవి తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న వేళ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపడుతూ బోనకల్ మండల కేంద్రంలో పన్నెండు మంచినీటి ట్యాంకులను ఏర్పాటు చేస్తున్నట్లు గ్రామ సర్పంచ్ బానోత్ జ్యోతి , ఉప సర్పంచ్ కొండ తెలిపారు. మండల కేంద్రానికి నిత్యం వివిధ గ్రామాల నుంచి వచ్చే ప్రజలు ఎండ తీవ్రతలో దాహంతో ఇబ్బందులు పడకుండా ప్రజా రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలను గుర్తించి ఈ మంచినీటి ట్యాంకులను నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మంచినీటి ట్యాంకుల నిర్మాణ పనులకు ఎస్ ఎస్ సేవా ట్రస్ట్ ప్రతినిధులు షేక్ మహబూబ్ పాషా, జానీమియా, గ్రామ సర్పంచ్ బానోత్ జ్యోతి, ఉప సర్పంచ్ బానోత్ కొండ కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మండల కేంద్రానికి వచ్చే రైతులు, కార్మికులు, విద్యార్థులు, వృద్ధులు, మహిళలు తీవ్ర ఎండల్లో తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని, అలాంటి పరిస్థితులు తలెత్తకుండా ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండేలా ప్రధాన కూడళ్లలో మంచినీటి ట్యాంకులను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఖమ్మం బస్టాండ్ సెంటర్, మండల అభివృద్ధి కార్యాలయం, సాయిబాబా ఆలయం, బోసు బొమ్మ సెంటర్, శివాలయం, తిరుపతమ్మ ఆలయం, వైకుంఠధామం, ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాలు తదితర ప్రజా రద్దీ ప్రాంతాల్లో ఈ ట్యాంకులు ఏర్పాటు కానున్నాయని వెల్లడించారు. వేసవి కాలంలో తాగునీరు ప్రజలకు అత్యవసర అవసరమని, ప్రజా సేవే ప్రధాన ధ్యేయంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరికీ స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే సంకల్పంతో సేవా సంస్థల సహకారంతో ఈ కార్యక్రమం అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మంచినీటి ట్యాంకులను విదేశీ సేవా సంస్థల సహకారంతో బాబు విద్యా సేవా సంస్థ ఆధ్వర్యంలో ఎస్ ఎస్ సేవా ట్రస్ట్ అధినేత షేక్ మొహమ్మద్ రఫీ సహకారంతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని తెలుపుతూ మంచినీటి ట్యాంక్ నమూనా చిత్రాన్ని విడుదల చేశారు. ప్రజల అవసరాలను గుర్తించి గ్రామాభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్న గ్రామపంచాయతీపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలో వేసవి కాలంలో తాగునీటి సమస్యకు ఈ ట్యాంకులు ఎంతో ఉపశమనం కలిగిస్తాయని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# గంగాదేవి గుట్టను కాపాడాలని తహసిల్దార్కి వినతి

**- గోదాం పేరుతో గుట్టను తవ్వితే ఊరుకోం**

**- గుట్ట కింది గుంపు గ్రామస్తులు**



కారేపల్లి,మే 26 (విజన్ ఆంధ్ర) : గుట్ట కింద గుంపు శివారులో అక్రమ మట్టి తవ్వకాలను అడ్డుకొని పర్యావరణాన్ని కాపాడాలంటూ గ్రామస్తులు మండల తాసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. వివరాల్లోకి వెళ్తే...కారేపల్లి మండల పరిధిలోని గుట్ట కింద గుంపు ప్రాంతంలో గంగాదేవి గుట్టపై గత కొన్ని రోజులుగా గోదాం పేరుతో జెసిబి లతో కాంట్రాక్టర్ మట్టిని తవ్వుతూ అక్రమంగా మట్టిని తరలించిన విషయం విధితమే. ఈ విషయమై సోమవారం మండ తాసిల్దార్ కు,స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని గుట్ట కింది గుంపు గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కొన్ని రోజుల క్రితం కూడా మరల మట్టి తవ్వకాలు ప్రారంభించాలని చూస్తే అడ్డుకున్నామని,గోదాం పేరుతో అక్రమ తవ్వకాలతో పర్యావరణానికి ముప్పు వాటిల్లడమే కాకుండా తమ గ్రామ కుల దైవమైన కాలిక మాత,సమ్మక్క విగ్రహాలు సైతం పడిపోయే ప్రమాదం ఉన్నదని హెచ్చరించారు. ఇకనైనా మట్టి తవ్వకాలను ఆపి పచ్చటి పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. అధికారులు జోక్యం చేసుకొని మట్టి దందా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేనియెడల అఖిలపక్ష సహకారంతో గ్రామస్తులమైన మేము నిరంతరం పోరాటం కొనసాగించాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మోహన రావు, ముత్యాలు,కోటమ్మ,తిరుమలేష్, వీరభద్రం, అంజయ్య, సుశీల, సత్యవతి, రాధా,చంద్రయ్య,కళ్యాణి,కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, లక్ష్మి నర్సు, తోగర శ్రీను గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మల్కెపల్లి వద్ద కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఆత్మ కమిటీ చైర్మన్ రౌతు సత్తయ్య



బెల్లంపల్లి, మే 25 విజన్ ఆంధ్ర : కాసిపేట మండలంలోని మల్కెపల్లి గ్రామ వద్ద కొనుగోలు కేంద్రాన్ని బెల్లంపల్లి ఆత్మ కమిటీ చైర్మన్ రౌతు సత్తయ్య డైరెక్టర్లతో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. కేంద్రంలో జరుగుతున్న వరి ధాన్యం సేకరణ, తూకాల ప్రక్రియలను నిశితంగా పరిశీలించారు. కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకొచ్చిన రైతులతో మాట్లాడి గన్నీ బ్యాగుల లభ్యత, మద్దతు ధర, రవాణా సౌకర్యాలపై ఆరా తీశారు.

ఈ సందర్భంగా రౌతు సత్తయ్య మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు అన్ని మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. తరుగు పేరిట రైతులను ఇబ్బందులకు గురి చేస్తే సహించబోమని హెచ్చరించారు. నిబంధనల ప్రకారం కొనుగోళ్లు పారదర్శకంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. అకాల వర్షాల ముప్పు దృష్ట్యా ధాన్యం తడవకుండా తగినన్ని తార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం మద్దతు ధరకే కొనుగోలు చేస్తుందని, దళారులను నమ్మి తక్కువ ధరకు విక్రయించవద్దని రైతులకు సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించేలా రవాణా ఏర్పాట్లు వేగవంతం చేయాలని అధికారులను కోరారు.

ఈ కార్యక్రమంలో తాటిగూడ సర్పంచ్ మడావి వెంకటేష్, ఏఈఓ నాగ దీప్తి, ముత్యాల రాజమౌళి, మైదా రమేష్, గోలేటి స్వామి, జైన నందం, సల్లూరు ప్రభాకర్, బుక్య రవి, లెక్కల వెంకటయ్య, మడావి ప్రభాకర్, మల్కెపల్లి కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, ఆత్మ కమిటీ డైరెక్టర్లు, స్థానిక నాయకులుఒ రైతులు పాల్గొన్నారు.

# దరఖాస్తుల స్వీకరణ



బోధన్, మే 25(విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో సోమవారం చేపట్టిన డివిజనల్ ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా పరిపాలన అధికారి పి.వెంకటేష్ అన్ని శాఖల డివిజనల్ స్థాయి అధికారులతో కలిసి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం చేపట్టారు. మొత్తం భూ సమస్యలు మొదలుకొని, నీటి పైప్ లైన్ సమస్య, రిటైర్డ్ ఉద్యోగి తాలూకు వేతనాల సమస్య, డబల్ బెడ్రూంలు సమస్య, విద్యాశాఖలో ఒక విద్యార్థి అడ్మిషన్ సమస్య, వయో వృద్ధుల పెన్షన్ సమస్య వరకు కలిపి, 9 దరఖాస్తులు నమోదు అయినట్లు పరిపాలన అధికారి వెంకటేష్ తెలిపారు.

# మర్పల్లిలో శాశ్వత ఆధార్ కేంద్రం లేక ప్రజల అవస్థలు

**- ఆధార్ సేవల కోసం తాత్కాలిక కేంద్రాలకే పరిమితం**

**- దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడుతున్న ప్రజలు**

**- మండల కేంద్రంలో శాశ్వత ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు చేయాలని డిమాండ్**

మర్పల్లి, మే 25 విజన్ ఆంధ్ర: మండల కేంద్రంలో శాశ్వత ఆధార్ నమోదు కేంద్రం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం ప్రతి ప్రభుత్వ సంక్షేమ పథకానికి ఆధార్ కార్డు తప్పనిసరి కావడంతో ఆధార్‌లో పేరు, చిరునామా, పుట్టిన తేదీ మార్పులు చేయించుకోవడానికి, కొత్తగా చిన్నపిల్లలకు ఆధార్ నమోదు చేయించడానికి ప్రజలు తాత్కాలిక ఆధార్ కేంద్రాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆడపాదడపా మాత్రమే మర్పల్లిలో తాత్కాలిక ఆధార్ నమోదు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నప్పటికీ, అవి ప్రజల అవసరాలకు సరిపోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కోసారి




ఆధార్ సేవలు అందుబాటులో లేక ప్రజలు మండలంలో ఎక్కడ ఆధార్ సేవలు ఉంటే అక్కడికి వెళ్లడం లేదా వికారాబాద్, తాండూరు తదితర దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని చెబుతున్నారు.

ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లల తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రోజంతా క్యూలో నిలబడినా టోకెన్లు దొరకక నిరాశతో వెనుదిరగాల్సి వస్తోందని వాపోతున్నారు. ఆధార్‌లో చిన్న తప్పు ఉన్నా ప్రభుత్వ పథకాల అమలులో సమస్యలు వస్తుండటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మండలంలో జనాభా అధికంగా ఉండటంతో శాశ్వత ఆధార్ నమోదు కేంద్రం అత్యవసరమైందని ప్రజాప్రతినిధులు, స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి మర్పల్లి మండల కేంద్రంలో వెంటనే శాశ్వత ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరుతున్నారు.

## జూనియర్ కళాశాలలు వెంటనే ప్రారంభించాలి

### -బీఆర్ఎస్వీ అధ్యక్షుడు బడికల శ్రావణ్



బెల్లంపల్లి, మే 25 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి నియోజకవర్గంలోని తాండూరు, నెన్నల, వేమనపల్లి మండలాలకు మంజూరైన జూనియర్ కళాశాలలను వెంటనే ప్రారంభించాలని బీఆర్ఎస్వీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం బెల్లంపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో డీఏఓ హనుమంతరావుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు బడికల శ్రావణ్ మాట్లాడుతూ, గత సంవత్సరం మూడు మండలాలకు జూనియర్ కళాశాలలు మంజూరు చేసినప్పటికీ ఇప్పటివరకు తరగతులు ప్రారంభం కాలేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్ నిర్లక్ష్యం కారణంగానే కళాశాలలు కేవలం పేపర్లకే పరిమితమయ్యాయని ఆరోపించారు. మూడు మండలాల్లో ప్రతి సంవత్సరం సుమారు 1500 మంది పదో తరగతి విద్యార్థులు, నియోజకవర్గంలోని విద్యార్థులు ఇంటర్ విద్య కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్ చొరవ తీసుకుని వెంటనే తరగతులు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని కోరారు. లేదంటే బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో వడ్డేపల్లి నితీష్, అరవింద్, వరుణ్, శివ, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన వేసవి శిక్షణ తరగతులు...

బోధన్, మే 25 (విజన్ ఆంధ్ర): బోధన్ డివిజన్ సాలూర మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ గత 15 రోజులుగా నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్‌కు సోమవారం ముగింపు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులందరికీ సర్పంచ్ లావణ్య చేతుల మీదుగా పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు సమ్మర్ క్యాంప్‌లో నేర్చుకున్న యోగాసనాలు, డ్రాయింగ్‌లు, డాన్స్ ప్రదర్శనలు చేసి తమ ప్రతిభను, ఉత్సాహాన్ని చాటుకున్నారు. పిల్లల ప్రదర్శనలు ఆకట్టుకోగా, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మంజూష, విజయ్ కుమార్, అబ్బయ్య, వేసవి శిక్షణ శిబిరం వాలంటీర్లు ప్రణీత్, భగత్, అను, తేజ తదితరులు పాల్గొన్నారు.

# ఈదురుగాలుల బీభత్సం.. మర్పల్లిలో నేలకూలిన చెట్లు

- రైతులకు తీవ్ర నష్టం
- వడగళ్ల వర్షం
- గాలివానతో రైతుల కన్నీటి గాథ



మర్పల్లి మే 25, (విజన్ ఆంధ్ర): వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం కురిసిన భారీ ఈదురుగాలులతో కూడిన వర్షం ప్రజలను భయాందోళనలకు గురిచేసింది. బలమైన గాలుల ప్రభావంతో పలుచోట్ల చెట్లు విరిగి రోడ్లపై పడిపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అకాల వర్షం, వడగళ్ల వాన కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయారు. ముఖ్యంగా మామిడి తోటల్లో పండ్లు రాలిపడి నేలమట్టమయ్యాయి. కోత దశకు వచ్చిన మామిడి పంట దెబ్బతినడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా మండలంలోని కొన్ని అరటి తోటలు పూర్తిగా నేలకూలిపోయాయి. భారీ గాలులకు అరటి చెట్లు విరిగిపోవడంతో రైతులకు లక్షల్లో నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. వడగళ్ల వర్షం, ఈదురుగాలుల బీభత్సంతో ప్రజలు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విద్యుత్ అంతరాయాలు, రహదారులపై చెట్లు పడిపోవడం వంటి ఘటనలతో జనజీవనం అస్తవ్యస్తమైంది. ప్రభుత్వం వెంటనే నష్టాన్ని అంచనా వేసి రైతులను ఆదుకోవాలని బాధిత రైతులు కోరుతున్నారు.

# 27 నుంచి పాలిటెక్నిక్ ప్రవేశాల కౌన్సెలింగ్

- సర్పంచ్ పాలెం మహేష్ గౌడ్
- మద్యపాన నిషేధంపై తీర్మానం




చిట్యాల మార్చ్ 04(విజన్ ఆంధ్ర); చిట్యాల మండలం ఏపూర్ గ్రామంలో మద్యం,మత్తు పదార్థాల విక్రయాలు నిషేధిస్తూ గ్రామ సర్పంచ్ పాలెం మహేష్ ఆధ్వర్యంలో తీర్మానం చేయబడింది.గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న మద్యం షాపుల యజమానులను పంచాయతీ కార్యాలయం వద్ద కి పిలిపించి గ్రామ అభివృద్ధి యువత సంక్షేమం కోసం మద్యం విక్రయాలను తక్షణమే నిలిపివేయాలని సర్పంచ్ కోరడంతో ఆయన పిలుపు మేరకు బెల్ట్ షాప్ నిర్వాహకులు మద్యము మత్తు పదార్థాలు విక్రయం జరుపబోమని సర్పంచ్ సమక్షంలో లిఖితపూర్వకంగా ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు.అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తీసుకున్న నిర్ణయం. ప్రజల నుంచి మహిళా సంఘాల నుంచి యువత నుంచి పెద్ద ఎత్తున ఈ నిర్ణయం పట్ల విశేష స్పందన వస్తుంది.యువత సన్మార్గంలో నడిచేందుకు గ్రామపంచాయతీ తీసుకున్న నిర్ణయాన్ని సామాజిక మార్పుకు నాంది పలుకుతుందని అన్నారు.మద్యపాన నిషేధిత గ్రామంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం.గ్రామంలో ఎవరైనా మద్యం విక్రయాల నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఆహార భద్రతతోనే.. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యం

**వెల్జర్ల గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహణ**

షాద్ నగర్ విజన్ ఆంధ్రా, మే 25: రంగారెడ్డి జిల్లా ఫరూక్‌నగర్ మండలం వెల్జర్ల గ్రామంలో 99 ప్రజా పాలన --ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా పోషణ మహోత్సవం ఒ మహిళ వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్మికులు, మహిళలు, యువతతో కలిసి ఆహార భద్రతపై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ ఆర్. బాబు నాయక్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం, ఆశ వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పిల్లలు, గర్భిణీలు, బాలింతలు ఆరోగ్యంగా ఉండాలంటే సమతుల్య పోషకాహారం ఎంతో అవసరమని తెలిపారు. పోషకాహార లోపం వల్ల చిన్నారుల్లో ఎదుగుదల సమస్యలు, అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు

# ప్రభుత్వ ఆసుపత్రి కార్మికుల కనీస వేతనం 26 వేలకు పెంచకపోతే సమ్మె తప్పదు

కల్లూరు,మే 25(విజన్ ఆంధ్ర ) తెలంగాణ రాష్ట్రంలో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేలాదిమంది సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనాల జీవోలు సవరించి వేతనాలు పెంచాలని తెలంగాణ రాష్ట్ర కనీస వేతన బోర్డు తీర్మానించి రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసులు చేసి ఏడాది గడుస్తున్న పట్టించుకోకపోవడం దుర్మార్గమని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ విమర్శించారు.

సోమవారం కల్లూరులో జరిగిన యూనియన్ ఖమ్మం ప్రథమ మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రభుత్వ మెడికల్ కళాశాలలు, జిల్లా ఏరియా సామాజిక ఆరోగ్య కేంద్రాలలో పారిశుద్ధ్య సెక్యూరిటీ పేషెంట్ కేర్ సూపర్వైజర్ కాంట్రాక్టు కార్మికులకు 26వేల వేతనం పెంచాలని, ఏజెన్సీల విధానం రద్దుచేసి కార్పొరేషన్ ద్వారా వేతనాలు అందించాలన్నారు. జాతీయ,పండగ,ఆర్జిత సెలవులు ఇవ్వాలని, ఒక నెల వేతనం ఆస్పత్రి కార్మికులకు బోనస్ చెల్లించాలని తదితర డిమాండ్ల సాధనకై తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ నేతృత్వంలో జరిగే ప్రతి పోరాటంలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కనీస వేతనాల జీవోలు సవరణకు నోచుకోక దాదాపు పుష్కరకాలం గడిచిపోయిందని దీని ఫలితంగా వేలాది మంది కార్మికులు తీవ్రమైన ఆర్థిక దోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల కార్మికులకు ఎలాంటి కార్మిక చట్టాలు అమలు కావడం లేదని ప్రభుత్వ ఉదాసీనత వైఖరి కారణంగా ఏజెన్సీ నిర్వాహకులు ఆగడాలు పెరిగిపోయాయని, కార్మికులకు సరైన వేతనాలు చెల్లించకుండా కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల పారిశుద్ధ్య సెక్యూరిటీ పేషంట్ కేర్ సూపర్వైజర్ సర్వీసెస్ కోసం ప్రభుత్వం ఐహెచ్ఎఫ్ఎంఎస్ నోటిఫికేషన్ ద్వారా మూడు సంవత్సరాల కాల వ్యవధితో ఏజెన్సీలను ఎంపిక చేసే విధానం కొనసాగుతున్నదని ప్రస్తుత ఏజెన్సీల కాల పరిమిత ముగిసి ఏడాది అవుతున్న ఇప్పటికీ ప్రభుత్వం వైద్యశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ ప్రస్తుత ఏజెన్సులకే గడువులు పెంచుతూ అనుమతులు ఇస్తున్నారని ధ్వజమెత్తారు. జీవో నెంబర్ 60 ప్రకారం ప్రభుత్వ ఆసుపత్రి కార్మికులకు వేతనాలు అందిస్తున్నామని చెబుతున్న లోప భూయిష్ట అమలు విధానంతో కార్మికులు గత నాలుగు సంవత్సరాలుగా కార్మికుల కష్టం కాంట్రాక్టర్ల జేబులోకి వెళుతుందని అన్నారు. ఆసుపత్రుల కార్మికులకు వేతనాలు పెంచాలని విధులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండానే అనేక రూపాల్లో ఆందోళనలు అధికారులకు విన్నపాలు చేసిన పట్టించుకోవడం లేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రి కార్మికులకు 26వేల కనీస వేతనం పెంచకపోతే సమ్మె తప్పదని హెచ్చరించారు. వేతనాల పెంపు పోరులో కార్మికుల పెద్ద ఎత్తున కలిసి రావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, అధ్యక్షులు గాదె లక్ష్మీనారాయణ, కార్యనిర్వాహక అధ్యక్షులు రావి శివరామకృష్ణ, రాష్ట్ర సమితి సభ్యులు నిమ్మటూరి రామకృష్ణ, జిల్లా సమితి సభ్యులు తడికమల్ల యోబు కుమార్ , ఒడల కృష్ణమూర్తి, సయ్యద్ వజీర్ మియా, మణి రాజు, చిన్న మెడికల్ కాంట్రాక్టు మరియు ఔట్సోర్సింగ్ వర్కర్ నాయకులు యామాల రాజు, ఇస్లావత్ వంశి, ఉండేటి ఆనందరావు, తోట పద్మ, ఇనపనూరి కుమారి,ఇరుకులపాటి పద్మా తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ కార్యాలయానికి వాటర్ డిస్పెన్సర్, కూలర్ అందజేత

చౌటకూర్ మే 25 విజన్ ఆంధ్ర:- చౌటకూర్ మండల కేంద్రంలో ఈరోజు చౌటకూర్ గ్రామ సర్పంచ్ శ్రీ పార్కల రామ్‌రెడ్డి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కార్యాలయానికి వాటర్ డిస్పెన్సర్ మరియు వాటర్ కూలర్‌ను అందజేశారు. కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ పనులకు వచ్చే కార్మికుల సౌకర్యార్థం ఈ సామగ్రిని అందించడం అభినందనీయమని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కే. శంకర్ సర్పంచ్ పార్కల రామ్‌రెడ్డిని శాలువాతో సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజా సేవలో భాగంగా గ్రామ అభివృద్ధి, కార్మికుల సంక్షేమం కోసం సర్పంచ్ చేస్తున్న సేవలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏపీవో రామ్మోహన్, ఈసీ మహేశ్వర్ రెడ్డి, టీఏలు రమేష్, ప్రతాప్‌రెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్ భవాని తదితరులు పాల్గొన్నారు. వారు కూడా సర్పంచ్ పార్కల రామ్‌రెడ్డికి అభినందనలు తెలియజేస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత మందికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

## ఇండ్ల మధ్యలో పందుల దొడ్డి పట్టించుకోని పంచాయతి కార్యదర్శి మరియు గ్రామ సర్పంచ్

తిమ్మజిపేట్ (విజన్ ఆంధ్ర) మే 25 : నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మజిపేట్ మండలంలోని ఆవంచ గ్రామంలో గత 6 నెలల క్రితం దొమ్మరి బాలస్వామి ం/ వెంకటయ్య అనే వ్యక్తి కురుమ గేరి లో తన ఇంటికి అనుకొని ఉన్న మురుగు నీటి కాలువను, (మోరీ కాలువను) ఆక్రమించి పందుల దొడ్డిని ఏర్పాటు చేసుకోని, అక్కడ దాదాపు 200 పందులను పెంచుతున్నాడు, అంతే కాకుండా 100 పందులకు పైబడి ఊరి మీదకు వదులుతున్నాడు. ఇలా ఇండ్ల మధ్యలో ఉన్న పందుల దొడ్డి వలన చుట్టూ ప్రక్కన ఉన్న దాదాపు 50 ఇండ్ల కుటుంబాలకు దుర్వాసన వ్యాపించి చిన్న పిల్లలకు, పెద్దలకు, వృద్దులకు విపరీతమైన రోగలకు, వ్యాదులకు గురవుతున్నాము అని వాపోతున్నారు. నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట్ మండలంలోని ఆవంచ గ్రామంలో ఇండ్ల మధ్యలో పందుల దొడ్డి, పట్టించుకోని పంచాయతి కార్యదర్శి మరియు గ్రామ సర్పంచ్ అంతే కాకుండా వీధుల్లో కి పందులు అకస్మాత్తుగా రోడ్ల కు అడ్డంగా రావడం వలన ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. అంతే కాకుండా పిల్లలు ఉన్న తల్లి పందులు దారి వెంబడి పోయే చిన్నారుపైకి, వృద్దులపైకి, పెద్దవారికి సైతం వెంబడి పడి కరుస్తున్నాయి.. వీటి అన్నిటికీ పరిష్కారం అక్కడ ఇండ్ల మధ్య ఉన్న పందుల దొడ్డిని తీసివేయాలని చుట్టు ప్రక్కన ఉన్న గ్రామస్తులు అయిన బలిజ మల్లేష్, అమ్మపల్లి ఈశ్వరయ్య, చిక్కోంద్ర మల్లేష్, వస్పరి వెంకట్ స్వామి, సంబ పర్వతాలు, సంబ మహేష్, ప్రభాకచారి, బలిజ శివలింగం అందరూ కలిసి గ్రామ పంచాయతీ కార్యదర్శి రవి కుమార్ కి మరియు గ్రామ సర్పంచి చింతలగట్టు చంద్రకళ మోహన్ రెడ్డికి, ఉప సర్పంచ్ నరేష్ కి వినతి పత్రము గత వారం క్రితం ఇవ్వడం జరిగింది. రెండు రోజులలో పూర్తిగా సమస్య ను పరిష్కారించి పందుల దొడ్డి పూర్తిగా తొలగించడమే కాకుండా ఊర్లో పందులు లేకుండా చేస్తామని వారు ఆ రోజు హామీ ఇవ్వడం కూడా జరిగింది. పది రోజులు గడిచిన కూడా ఇప్పటివరకు గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు పంచాయతీ కార్యదర్శి గారు డబ్బులకు ఆశపడి దొమ్మరి బాలస్వామి తో కుమ్మకై, పట్టించుకోవడం లేదు. దీనితో గ్రామస్తులు తీవ్ర అసహనానికి గురవుతున్నారు. ఇప్పటికైనా పట్టించుకోని వెంటనే తొలగించాలని వాపోతున్నారు. మీరు ఇలాగే మా సమస్యను పట్టించుకోకుండా ఉంటే జిల్లా కలెక్టర్ కి వరకై అయినా వెళ్తమని గ్రామస్థులు చెబుతున్నారు..

## స్వేరోస ఆధ్వర్యంలో ఘనంగా విక్టరీ డే



తెలకపల్లి, మే 25 (విజన్ ఆంధ్ర) మండల కేంద్రంలో సోమవారం స్వేరోస్ ఆధ్వర్యంలో ఘనంగా విక్టరీ డే ను నిర్వహించారు జిల్లా కోశాధికారి భారీ గారి పరమేశ్వర్, రెడ్డపాకుల శివశంకర్ ల ఆధ్వర్యంలో స్వేరోస్ విక్టరీ డే పురస్కరించుకొని యువకులు చిన్నారులు గుట్టలు ఎక్కారు నాయకులు, మహేష్ శశి కుమార్ సంపత్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## టియుసిఐ ఆధ్వర్యంలో ఏఓకు వినతిపత్రం...

బోధన్, మే 25(విజన్ ఆంధ్ర) : తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ బోధన్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో బీడీ కార్మికులు బోధన్ సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా చేపట్టి ధర్నా చేసి కార్యాలయ ఏఓ కు డిమాండ్లతో కూడిన వినతి పత్రంతో పాటు బీడీ కార్మికుల పింఛన్లకై వ్యక్తిగత దరఖాస్తు ఫారాలను అందించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు బి.మల్లేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో 2023లో అసెంబ్లీకి జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి,గెలిపిస్తే మేం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే బీడీ కార్మికులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా కట్ ఆఫ్ డేటును తొలగించి పింఛన్ రాని కార్మికులకు చేయూత పథకం ద్వారా 4వేల రూపాయలు, 2016 రూపాయలు వస్తున్నవారికి కూడా 4000 రూపాయలు పెంచి ఇస్తామని చెప్పారని, కానీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటిన నేటికీ ఇవ్వకుండా మోసం చేస్తున్నారని మండిపడ్డారు. గత వారం రోజులుగా రాష్ట్రంలో మంత్రులు జూన్ రెండురాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కొత్త పెన్షన్లు ఇస్తామని ప్రకటనలు చేశారని, రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో కొత్త పెన్షన్ల ఊసే లేదని వాట్సప్ గ్రూపులలో జిపి లలో మున్సిపాలిటీలలో అప్లై చేసుకోవాలంటూ ప్రచారం చేస్తున్నారని సంబంధిత అధికారులను అడిగితే మాకు ఎలాంటి ఆదేశాలు



రాలేదంటూ చెబుతున్నారని ఇలా పొంతన లేని ప్రకటనలతో రాష్ట్రంలోని పించను రాని ప్రజలు అయోమయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా బీడీ కార్మికులకు ఇచ్చిన మాట ప్రకారం జూన్ 2 నుండి కొత్త పింఛన్లను పాతవారికి 2016 వస్తున్న వారికి 4000 రూపాయలు ఇవ్వాలని లేనట్లయితే బీడీ కార్మికుల ఆగ్రహానికి గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఏరియా కమిటీ నాయకులు గంగామణి, లక్ష్మి, ఇంద్ర, పిఓడబ్ల్యు పట్టణ అధ్యక్షురాలు బి.నాగమణి, అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా నాయకుడు పడాల శంకర్, బీడీ కార్మికులు పాల్గొన్నారు.

# నర్మెట్ట పెద్దమ్మ కళ్యాణోత్సవంలో హరీశ్ రావు

**- వడ్ల కొనుగోళ్లలో కాంగ్రెస్ ఘోర వైఫల్యం**

**- రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తోంది**

**- నర్మెట్టలో హరీశ్ రావుకు ఘన స్వాగతం**

**కాళేశ్వరం నీళ్లతో పంటలు పండాయి.. కొనుగోళ్లలో ప్రభుత్వం విఫలం**

నంగునూరు మండలం. మే 25 విజన్ ఆంధ్ర : సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలో నిర్వహించిన పెద్దమ్మ, పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవానికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు హాజరయ్యారు. అమెరికా పర్యటన ముగించుకుని వచ్చిన ఆయన నేరుగా వేడుకలకు చేరుకుని స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ, పెద్దమ్మ తల్లి ఉత్సవాల కోసం గ్రామస్తులు కోరగానే రూ. 2.25 లక్షల విలువైన రేకులు, 1400 ఎస్ఎఫ్టీల గ్రానైట్ పంపించానన్నారు. గతంలో గ్రామ అభివృద్ధి కోసం కమ్యూనిటీ హాల్, డబుల్ రోడ్లు, ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ, బ్యాంకు, రామాలయం అభివృద్ధి, గ్రామ పంచాయతీ భవనం, కంప్యూటర్లతో



కూడిన పాఠశాల భవనం, హెల్త్ సబ్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా గొర్రెల హాస్టల్ నిర్మించి నర్మెట్టను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దామని పేర్కొన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతోనే నర్మెట్టలో పంటల ఉత్పత్తి విపరీతంగా పెరిగిందని ఆయన అన్నారు. ఎండాకాలంలో కూడా చెరువులు నిండిపోయే పరిస్థితి రావడం బీఆర్ఎస్ ప్రభుత్వ కృషి ఫలితమని తెలిపారు.రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని హరీశ్ రావు విమర్శించారు. రోహిణీ కార్తె వచ్చినా ఇంకా వడ్లు కల్లాల్లోనే మగ్గుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తేమ శాతం తక్కువగా ఉన్నా మిల్లర్లు అనవసర కొర్రీలు పెడుతూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. బస్తాకు అదనంగా రెండు కిలోలు అడుగుతూ రైతులను దోచుకుంటున్నారని, ఏ-గ్రేడ్ వడ్లను బీ-గ్రేడ్‌గా కొనుగోలు చేసి రైతులకు ఎకరాకు రూ.600 నుంచి రూ.700 వరకు నష్టం కలిగిస్తున్నారని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో వ్యవసాయ మోటార్లకు కరెంటు కనెక్షన్ కోసం రూ.5000 డీడీ చెల్లిస్తే సరిపోయేదని, కాంగ్రెస్ ప్రభుత్వం దానిని రూ.10 వేలకు పెంచి రైతులపై భారం మోపిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఎరువుల ధరలు పెంచుతుండగా, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సరైన సమయంలో ఎరువులు అందించడంలో విఫలమైందన్నారు. రైతుబంధు కూడా సకాలంలో అందడం లేదని ఆరోపించారు.ముదిరాజ్ సోదరులు, మత్స్యకారులకు బీఆర్ఎస్ హయాంలో వలలు, వాహనాలు అందించడంతో పాటు ప్రతి సంవత్సరం ఉచితంగా చేప పిల్లలు పంపిణీ చేశామని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక గత రెండేళ్లుగా చెరువుల్లో చేప పిల్లలు వేయడం కూడా నిలిపివేసిందని విమర్శించారు.రైతులను ఇబ్బందులకు గురిచేయకుండా ప్రభుత్వం స్పందించాలని, రైతుల పంటలను పూర్తిగా కొనుగోలు చేసి రైతుబంధు అందించాలని పెద్దమ్మ తల్లిని ప్రార్థిస్తున్నట్లు హరీశ్ రావు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రంలో మళ్లీ మంచి రోజులు రావాలని ఆకాంక్షించారు.

# నారాయణపూర్ అడవుల్లో పేలుడు పదార్థాలు

చర్ల, మే 25 (విజన్ ఆంధ్ర): మన్యంలో భద్రతా దళాలు మరోసారి గట్టి నిఘా నెరిపాయి. చర్ల, చత్తీస్గఢ్ నారాయణపూర్ సరిహద్దు ప్రాంతాల్లోని కోయలీబెద, చోటెబెథియా పోలీస్ స్టేషన్ల పరిధిలో గల దట్టమైన అటవీ ప్రాంతాల్లో రక్షణ దళాలు సంయుక్తంగా చేపట్టిన భారీ సెర్చ్ ఆపరేషన్ విజయవంతమైంది, ఈ ఆపరేషన్‌లో మావోయిస్టులకు చెందిన భారీ మొత్తంలో ఆయుధాలు, ప్రాణాంతక పేలుడు పదార్థాలను భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి

**వ్యూహాత్మక అటవీ ప్రాంతాల్లో సోదాలు**

పోలీసులు, భారత సైన్యం (ఆర్మీ), సరిహద్దు భద్రతా బలగాలు (బీఎస్ఎఫ్) సంయుక్తంగా రంగంలోకి దిగి ఈ వ్యూహాత్మక కూంబింగ్ ఆపరేషన్ నిర్వహించాయి. అడవులను జల్లెడ పడుతున్న క్రమంలో మావోయిస్టులు దాచిపెట్టిన ఆయుధాల డిపోలు బయటపడ్డాయి స్వాధీనం చేసుకున్న ఆయుధాల వివరాలు

పల్లహూర్-జపమార్క అటవీ ప్రాంతం నుండి

బీజీఎల్ లాంచర్లు, బీజీఎల్ సెల్స్,

భారీగా గన్ పౌడర్,

సుత్తీ బాంబులు మరియు కీలక మావోయిస్టు సామగ్రి లభించాయి,

మార్కబెడ-అద్నార్-ఏలూర్ ప్రాంతం నుంచి

3 నాగ్ 12 బోర్ రైఫిల్స్

బీజీఎల్ లాంచర్లు

సుమారు 800 ఎలక్ట్రిక్ డిటోనేటర్లు

భారీగా ఇతర ప్రమాదకర పేలుడు పదార్థాలు, భద్రతా దళాల సమిష్టి కృషితో మావోయిస్టులు పొంచి ఉన్న పెద్ద ముప్పు తప్పిందని, ఈ ప్రాంతంలో శాంతిభద్రతల పరిరక్షణకు కూంబింగ్ ఆపరేషన్లు నిరంతరం కొనసాగుతాయని ఉన్నతాధికారులు తెలిపారు, ఈ భారీ రికవరీతో మావోయిస్టుల నెట్‌వర్క్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది.



## పోగొట్టుకున్న ల్యాప్టాప్ బ్యాగ్ విలువైన డాక్యుమెంట్లు అందజేత....పాకాల ఆర్టీసీ బస్టాండ్ కంట్రోలర్ ఆర్.వి.చంద్ర

తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం పాకాల ఆర్టీసీ బస్టాండ్ లో ల్యాప్టాప్ బ్యాగ్,విలువైన డాక్యుమెంట్లు పోగొట్టుకున్న వెంకట్ అనే వ్యక్తికి సోమవారం ఉదయం పాకాల ఆర్టీసీ బస్టాండ్ కంట్రోలర్ ఆర్.వి.చంద్ర అందజేశారు.ఇతను ఆర్.అండ్.బి శాఖలో డి.ఈ గా పనిచేస్తున్నారు.ఇతను తిరుపతి నుండి పాకాల మీదుగా పుంగనూరుకు వెళుతుండగా ఈ సంఘటన చోటుచేసుకుంది.పాకాల ఆర్టీసీ బస్టాండ్ కంట్రోలర్ ఆర్.వి.చంద్రకు వెంకట్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## టీడీపి మాజీ ఉప సర్పంచ్ తుళ్లూరు కొండలరావును పరామర్శించిన టీడిపి జిల్లా కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం

బోనకల్,మే 27( విజన్ ఆంధ్ర) మండల పరిధిలోని తూటికుంట్ల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, మాజీ ఉప సర్పంచ్ తుళ్లూరు కొండలరావు ఇటీవల ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తూ ప్రమాదవశాత్తు కిందపడి గాయాలయ్యాయి. చికిత్స అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న కొండలరావు ను సోమవారం తెలుగుదేశం పార్టీ జిల్లా కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం తూటికుంట్ల గ్రామంలోని వారి స్వగృహంలో పరామర్శించడం జరిగినది. వారి యోగక్షేమాలు తెలుసుకొని తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ,



గ్రామ శాఖ అధ్యక్షుడు సాధినేని కొండలరావు కార్యదర్శి పావినేని శ్రీనివాసరావు,మండల సీనియర్ నాయకులు పావినేని వెంకటయ్య,వార్డ్ మెంబెర్ కాంచర చిన్నప్ప,మద్దిలి సీతారామయ్య, తదితరులు వున్నారు.

# పారిశ్రామిక రంగానికి పెద్దపీట

**- కడపలో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీల నిర్మాణానికి త్వరలోనే డిమాండ్ సర్వే**

**- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి**

**- కడప నగర సమగ్ర అభివృద్ధి కూటమితోనే సాధ్యం:**

**- ప్రభుత్వ విప్ మరియు కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి**

కడప,మే 25 (విజన్ ఆంధ్ర) కడప నియోజకవర్గం లో పారిశ్రామిక రంగాన్ని బలోపేతం చేయడానికి, యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడానికి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఫ్లాటెడ్ ఫ్యాక్టరీల కాన్సెప్ట్‌ను తీసుకువచ్చిందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తెలిపారు.సోమవారం విజయవాడ నుంచి వర్చువల్ విధానంలో ఎం ఎస్ ఎం ఈ గ్రోత్ సమ్మిట్ 2026 లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఈ ప్రాజెక్టు నకు శంకుస్థాపన చేయగా.కడప నగరంలోని ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ పార్క్ లో 2.07 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు కానున్న ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ (ఎఫ్ ఎఫ్ సి) నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి. ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే ఆర్. మాధవి రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ ఫ్లాటెడ్ ఫ్యాక్టరీలు సాధారణ అపార్ట్ మెంట్ ల వలె కాకుండా, పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా అత్యాధునిక డిజైన్లతోరూపొందుతున్నాయని స్పష్టం చేశారు. ఒక స్క్వేర్ మీటర్‌కు దాదాపు ఐదు టన్నుల బరువును మోయగల సామర్థ్యంతో, భారీ ఎక్విప్‌మెంట్‌ను ఇన్‌స్టాల్ చేసుకుని ప్రొడక్షన్ చేయడానికి వీలుగా వీటిని డిజైన్ చేస్తున్నట్లు వెల్లడించారు. అలాగే, పై అంతస్తులకు ముడిసరుకును తరలించడానికి మరియు ఫినిష్డ్ ప్రొడక్ట్స్‌ను కిందికి తెచ్చేందుకు పారిశ్రామిక గ్రేడ్ లిఫ్ట్ సౌకర్యాలను కల్పిస్తున్నట్లు చెప్పారు.ప్రస్తుతం నిర్మిస్తున్న ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ లో సుమారుగా 25 యూనిట్లు అందుబాటులోకి రానున్నాయని కలెక్టర్ తెలిపారు. పారిశ్రామికవేత్తల అవసరాలకు అనుగుణంగా ఇంటర్నల్ పార్టిషన్స్ మార్చుకునే వీలుందని, ఎవరికి ఎంత స్థలం (500 చ.అ. లేదా 1500 చ.అ.) కావాలో తెలుసుకోవడానికి వీలుగా తక్షణమే డిమాండ్ సర్వే నిర్వహించాలనిసంబంధిత అధికారులను ఆదేశించారు.



ప్రస్తుతం రూ. 15 కోట్లతో 50,000 చ.అ. విస్తీర్ణంలో ఫేజ్-1 పనులు జరుగుతుండగా,ఇది పూర్తి కాగానే ఇదే ప్రాంగణంలో మరో రూ. 15 కోట్లతో ఫేజ్-2 (మరో 50,000 చ.అ.) నిర్మించడానికి తగిన స్థలం అందుబాటులో ఉందని కలెక్టర్ వివరించారు.

దాదాపు 300 ఎకరాల్లో విస్తరించి ఉన్న కడప ఇండస్ట్రియల్ పార్కులో ప్రస్తుతం 165కు పైగా పరిశ్రమలు విజయవంతంగా నడుస్తున్నాయని, ఇవి ఏటా రూ. 250 నుండి రూ. 300 కోట్ల టర్నోవర్‌తో నగర ఆర్థిక వ్యవస్థకుఊతమిస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. వీటి ద్వారా సుమారు 4,000 మందికి నేరుగా ఉపాధి లభిస్తోందని పేర్కొన్నారు. కడప నగరంలో ప్రైవేట్ వ్యక్తులకు 2,000 స్క్వేర్ మీటర్ల పైబడి భూమి ఉంటే, వారు సొంతంగా లేదాప్రభుత్వంతో జాయింట్ వెంచర్ ద్వారా ఫ్లాటెడ్ ఫ్యాక్టరీలను నిర్మించుకోవచ్చని తెలిపారు. వీటికి అవసరమైన రోడ్లు, విద్యుత్, నీటి సరఫరా వంటి మౌలిక వసతులను ప్రభుత్వం ప్రాధాన్యతపై కల్పిస్తుందని, గరిష్టంగా 60 శాతం వరకు సబ్సిడీ పొందే అవకాశం కూడా ఉందని స్పష్టం చేశారు.

ఆంధ్రప్రదేశ్‌లోనే మొట్టమొదటిసారిగా ఒక టైర్-3 నగరంలో యువతను టార్గెట్‌గా చేసుకుని "స్టార్టప్ కడప"ను వచ్చే నెలలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ప్రారంభించబోతున్నామని కలెక్టర్ ప్రకటించారు.

పారిశ్రామికవేత్తలకు పెట్టుబడి సాయం, బ్యాంకింగ్ రుణాలు మరియు ప్రభుత్వ అనుమతుల ప్రక్రియను డిజిటల్ విధానంలో వేగవంతం చేయడానికి జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. రాబోయే ఆరు నెలల్లో ఈ ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ భవన నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు ప్రభుత్వ విప్ మరియు కడప శాసన సభ్యురాలు రెడ్డప్పగారి మాధవి రెడ్డి మాట్లాడుతూ.కడప నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు.

రాయలసీమను ఐటీ, పారిశ్రామిక రంగాలుగా తీర్చిదిద్ది, ఇక్కడి రైతుల బిడ్డలు సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు సాధించి ఆర్థికంగా స్థిరపడేలా చేసిన ఘనత నారా చంద్రబాబు నాయుడు గారిదేనని ఆమె కొనియాడారు. ఇప్పుడు 'పూర్వోదయ' పథకం ద్వారా రూ. 40,000 కోట్లతో రాయలసీమను ఇంటిగ్రేటెడ్ హార్టికల్చర్ హబ్‌గా మార్చేందుకు ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందని తెలిపారు. అలాగే, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ గారి చొరవతో కేవలం 30 నుండి 45 రోజుల్లోనే ప్రక్రియ పూర్తి చేసి, పొరుగు రాష్ట్రాల పోటీని తట్టుకుని అనంతపురం జిల్లా పుట్టపర్తి పరిధిలో ఫిఫ్త్ జనరేషన్ 'ఫైటర్ జెట్స్' పరిశ్రమకు భూమి పూజ చేయడం జరిగిందని, ఇది మన స్వదేశీ టెక్నాలజీతో రూపుదిద్దుకోనుందని ఆమె వెల్లడించారు.కడపలో సరికొత్త పారిశ్రామిక విప్లవానికి నాంది పలుకుతూ, చిన్న తరహా పరిశ్రమలు, వ్యాపారస్తుల (కార్పెంటర్స్, సోఫాలు, మంచాలు, గార్మెంట్స్ తదితర రంగాలు) కోసం ఈ ఎంఎస్ఎంఈ పార్కులో రెంట్ లేదా కొనుగోలు పద్ధతిలో 25 గదులతో కూడిన ప్లగ్ అండ్ ప్లే మోడల్ సదుపాయాన్ని కల్పిస్తున్నట్లు వివరించారు. ఈ పారిశ్రామిక పార్కులో 50 శాతం ఆక్యుపెన్సీ పూర్తి కాగానే రెండవ వెంచర్ కూడా ప్రారంభిస్తామని కలెక్టర్ తెలిపినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ వెంచర్‌లో కామన్ ఫెసిలిటీ సెంటర్, ఫస్ట్ ఎయిడ్ సెంటర్, సైబర్ కేఫ్, ఏటీఎం, రా మెటీరియల్ స్టోరేజ్, విశాలమైన పార్కింగ్ మరియు సీసీ రోడ్ల వంటి అత్యాధునిక వసతులు కల్పించినట్లు చెప్పారు.దీనితో పాటు రాబోయే ఒకటి రెండు నెలల్లో యువత, ఐటీ నిపుణుల కోసం ''స్టార్టప్ కడప''ను ప్రారంభించబోతున్నామని, దీని ద్వారా యువ పారిశ్రామికవేత్తలకు లోన్లు, మెంటార్షిప్ సేవలు అందుతాయని ఆమె ప్రకటించారు.ఈ కార్యక్రమంలో కడప ఆర్డీఓ మురళి, ఏపిఐఐసి జెడ్ ఎం శ్రీనివాస మూర్తి, ఇండస్ట్రీస్ జిఎం చాంద్ బాష సంబంధిత అధికారులు, ప్రోత్సాహిక పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు.

### అర్థగిరి వీరాంజనేయ స్వామి

# హుండీ లెక్కింపు



చిత్తూరు మే 25 విజన్ ఆంధ్ర ప్రతినిధి చిత్తూరు జిల్లా తవణంపల్లి మండలం అర్ధగిరి వీరాంజనేయ స్వామి హుండీ లెక్కింపు ఈరోజు ఆంజనేయ స్వామి సన్నిధిలో లెక్కింపడం జరిగింది గత 62 రోజుల ఉ ఒడి ఆదాయం 11 0 2 753 రూపాయలు వచ్చినట్లు ఆలయ ఈవో మునిశేఖర్ చైర్మన్ రఘు తెలిపారు అలాగే ఆలయంలో గతము కంటే స్వామివారి ఉండి ఆదాయం పెరగడం స్వామి వారిపై భక్తులకు ఉన్న విశ్వాసమని ఆలయమునందు అభివృద్ధి పనులు జరుపుటకు గౌరవనీయులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అలాగే పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ మురళీమోహన్ ఎంతగానో కృషి చేస్తున్నట్లు ఆలయ చైర్మన్ రఘు తెలిపారు ముఖ్యంగా దాతలు ముందుకు వచ్చ భక్తుల సౌకర్యార్థం మెరుగైన సేవలు అందించుటకు దాతలు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో చిత్తూర్ దేవదయ సిబ్బంది గ్రామీణ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు

## మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### - మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్

కొడంగల్, మే25(విజయక్రాంతి ):మహిళల ను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని కొడంగల్ మున్సిపాలిటీ చైర్మన్ నందారం ప్రశాంత్ అన్నారు. డ్వాక్రా సంఘాల మహిళలతో సోమవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలన్న ఉద్దేశ్యం తో మహిళలను అన్ని రంగాలలో రాణించాలని సూదిద్దేశ్యంతో అనేక పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. సీఎం సొంత నియోజకవర్గం అయిన కొడంగల్ మున్సిపల్ పరిధిలో ప్రత్యేక నిధులు మంజూరీ చేయించి మహిళ అభివృద్ధి కి కృషి చేస్తానని తెలిపారు. అందుకు డ్వాక్రా సంఘాల సభ్యులు తమ తమ వ్యాపారాలు కొనసాగించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయనుకోవాలన్నారు. వాటికీ అనుగుణంగా నిధులు మంజూరు చేయిస్తామని తెలిపారు.కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్స్ రాజశేఖర్, హమీద్ మరియు సీడిపీఓ రాజేశ్వరి, ఆర్పీ లు ఆనందమ్మ అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది:

### కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్

చేవెళ్ల, మే 25 (విజన్ ఆంధ్ర): మహిళా సంఘాల ఆర్థిక బలోపేతానికి రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని చేవెళ్ల మున్సిపల్ 14వ వార్డు కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సోమవారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని స్నేహ మహిళ సొసైటీ భవనంలో మహిళా సంఘాల సభ్యురాళ్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ... మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించడంతో పాటు ప్రతి మహిళకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. మహిళల సంక్షేమం, స్వయం ఉపాధి, ఆర్థిక పురోగతే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. మహిళలు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో.. మాజీ వార్డు సభ్యులు శోభ, ఆర్పీలు స్వరూప, జ్యోతి ఎస్ఎల్ఎఫ్ లీడర్లు యూ. చంద్రకళ, జాంగిర్ బి, చంద్రకళ, 70 మంది సంఘాల సభ్యురాలు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ చట్ట రిత్యా నేరము

### - బద్వేల్ డివిజన్ రెవెన్యూ అధికారి చంద్రమోహన్



బద్వేలు, మే 25 (విజన్ ఆంధ్ర) బద్వేలు రెవిన్యూ డివిజన్ కార్యాలయం నందు సోమవారం సాయంత్రం రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్ర మోహన్, మరియు సబ్ డివిజనల్ పోలీస్ అధికారి జి. రాజేంద్ర ప్రసాద్ వారి ఆదేశాల మేరకు సబ్ డిస్ట్రిక్ మల్టీ మెంబర్స్ అథార్టీ కమిటీ సమావేశం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో బద్వేలు రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్ మాట్లాడుతూ ప్రైవేటు మరియు గవర్నమెంట్ హాస్పిటల్ నందు స్కానింగ్ సెంటర్ నందు లింగ నిర్ధారణ పరీక్ష జరగకూడదని అటు జరిపిన వారి పైన కఠిన చర్యలు తీసుకోనుబడును అని రెవెన్యూ డివిజన్ అధికారి తెలియ చేశారు, అనంతరం సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ జి.రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ మగ ఆడ అని స్కానింగ్ సెంటర్లో తెలియజేస్తుంటే అటువంటి ఆస్పత్రులు మాకు తెలియజేస్తే డిపార్ట్మెంట్ పూర్తి సహకారం అందించడం జరుగు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి. మల్లేష్, చైల్డ్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ బద్వేల్ శ్రీదేవి, డాక్టర్ శరత్చంద్ర డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి. వెంగయ్య హెల్త్ సూపర్వైజర్ శివరాంరెడ్డి వెంకటేశ్వర్లు హెల్త్ అసిస్టెంట్ వి.జనార్ధన్ రావు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ల్యాబ్ టెక్నీషియన్ తాత్కాలిక జాబితా విడుదల

### అభ్యంతరాలకు ఆహ్వానం

చర్ల, మే 25 (విజన్ ఆంధ్ర): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చర్ల మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సి హెచ్ సి) నందు అవుట్సోర్సింగ్ పద్ధతిలో ఒక (01) ల్యాబ్ టెక్నీషియన్ పోస్టు నియమకానికి సంబంధించిన తాత్కాలిక మెరిట్ జాబితాను విడుదల చేసినట్లు జిల్లా ఆసుపత్రుల ప్రధాన కార్యాలయ సూపరింటెండెంట్ డాక్టర్ జి. రవిబాబు ఒక ప్రకటనలో తెలిపారు, తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో ఈ నియామక ప్రక్రియ జరుగుతోందని, అర్హులైన అభ్యర్థుల నుంచి సేకరించిన దరఖాస్తుల ఆధారంగా రూపొందించిన ఈ తాత్కాలిక జాబితాను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారిక వెబ్సైట్తో పాటు, జిల్లా కార్యాలయ నోటీస్ బోర్డులో ఏడు రోజుల పాటు అందుబాటులో ఉంచుతామని ఆయన పేర్కొన్నారు, ప్రకటించిన తాత్కాలిక జాబితాపై అభ్యర్థులకు ఏవైనా అభ్యంతరాలు లేదా ఫిర్యాదులు ఉంటే వారు ఈ నెల 28వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు అన్ని పనిదినాలలో తమ దరఖాస్తులను న వంర్పిం చ వ చ్చ ని సూపరింటెండెంట్ తెలిపారు, అభ్యంతరాలు ఉన్నవారు ఓల్డ్ పాల్వంచలోని సమగ్ర జిల్లా కార్యాలయాల సముదాయం (ఐ డి ఓ సి) నందు గల సూపరింటెండెంట్, జిల్లా ఆసుపత్రుల ప్రధాన కార్యాలయం, రూమ్ నంబర్ నా26 లో లిఖితపూర్వకంగా అందజేయాలని డా, రవి బాబు ఈ ప్రకటన ద్వారా కోరారు.



### అంతర్జాతీయ తప్పిపోయిన బాలల దినోత్సవ సందర్భంగా

# చిన్నారి పిల్లలను కాపాడుదాం బాల సదన్‌లో చేర్పిద్దాం....

### బావి భారత పౌరులుగా తయారు చేద్దాం....

### బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షులు ప్రముఖ సామాజికవేత్త వలస సుభాష్ చంద్రబోస్



అక్కన్నపేట మే 25విజన్ ఆంధ్ర : సిద్దిపేట జిల్లాఅక్కన్నపేట మండలం లో బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షులు ప్రముఖ సామాజికవేత్త వలస సుభాష్ చంద్రబోస్ విలేకరులకు ప్రకటన విడుదల చేసి ఆయన మాట్లాడుతూలిఅంతర్జాతీయ తప్పిపోయిన బాలల దినోత్సవ సందర్భంగా చిన్నారి పిల్లలను కాపాడుదాం బావి భారత పౌరులుగా తయారు చేద్దాం అని నినాదంతో ముందుకు పోదామని ప్రజలకు పిలుపునిచ్చారు తప్పిపోయిన చిన్నారి పిల్లలను రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నడిచే బాల సదన్ లో చిల్డ్రన్స్ హోమ్ లో చిన్నారులను చేర్పించాలని ఆయన వేడుకున్నారు తప్పిపోయిన పిల్లల కోసం అపారణానికి గురైన పిల్లల కోసం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా టోల్ ఫ్రీ నెంబర్ 1098 సమాచారం అందించాలని ఆయన కోరారు ఈడే రావడానికి న్యూయార్క్ లో 1979 మే 25 రోజున ఆరిండ్ల ఏటాన్ పట్టీజ్ అదృశ్యమైన తర్వాత ఈ తేదీని ఎంచుకున్నారని ఆయన తెలిపారు అంతర్జాతీయ తప్పిపోయిన పిల్లల దినోత్సవం చాలా రోజుల తర్వాత 2001 నుండి ప్రపంచవ్యాప్తంగా ఈ దినం నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు పిల్లల తల్లిదండ్రులు అపరిచితమైన వ్యక్తులతో పిల్లలను పంపియవద్దని వేడుకున్నట్టు ఆయన తెలిపారు పిల్లల సంరక్షణలో తల్లిదండ్రుల పాత్ర ముఖ్యమని ఆ దిశగా ఆలోచన చేయాలని ఆయన అన్నారు మా బాలల హక్కుల ప్రజా వేదిక బాలల హక్కుల కోసం బాల కార్మిక నిర్మూల కోసం బాల్యవివాల నిర్మూలన కోసం కోసం నిరంతరంగా రాష్ట్రవ్యాప్తంగా కృషి చేస్తున్నట్టు ఆయన తెలిపారు చిన్నారి విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును అందించాలని ఉపాధ్యాయులను కోరారులి

# పడాల వెంకటస్వామి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న ఎమ్మెల్యే కాలే యాదయ్య

చేవెళ్ల, మే 25 (విజన్ ఆంధ్ర): కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి డిసిసి మాజీ అధ్యక్షులు పడాల వెంకటస్వామి చేసిన కృషి ఎంతో గొప్పదని, ఆయన త్వరగా కోలుకుని మళ్లీ ప్రజల్లో చురుకుగా ఉండాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆకాంక్షించారు. మోకాల నొప్పులతో బాధపడుతూ ఇటీవల చికిత్స పొందిన పడాల వెంకటస్వామిని సోమవారం ముడిమ్యాల్ గ్రామంలోని ఆయన నివాసంలో ఎమ్మెల్యే పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం విషయంలో ఆందోళన చెందవద్దని, ధైర్యంగా ఉ ఒడాలని సూచించారు. త్వరగా పూర్తిగా కోలుకుని తిరిగి ప్రజా సేవలో పాల్గొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముడిమ్యాల్, చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్లు గోనె ప్రతాప్ రెడ్డి, దేవర వెంకట్ రెడ్డి, ఎల్లకొండ మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, గోనె శ్రీనివాస్ రెడ్డి, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులను దోపిడీ చేస్తున్న పట్టించుకోని ప్రభుత్వం

**పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి**

**- పెంచిన వంట గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలి**

**- సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య**

**- ఇబ్రహీంపట్నంలో సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శుల సమావేశం**

ఇబ్రహీంపట్నం, మే 25 (విజన్ ఆంధ్ర ) : వడ్ల కొనుగోలులో రైతులను నిలువు దోపిడి చేస్తున్న, సర్కార్ పట్టించుకోకుండా చోద్యం చేస్తోందని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య అన్నారు. సోమవారం ఇబ్రహీంపట్నం పాషా, నరహరి స్మారక కేంద్రంలో నిర్వహించిన సీపీఎం శాఖ కార్యదర్శుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఆయన ప్రసంగించారు... రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల చిత్తశుద్ధి లేకుండా వ్యవహరిస్తున్నారని న్నారు. జిల్లావ్యాప్తంగా రైతుల వడ్ల కొనుగోలు చేసే విషయంలో నిర్లక్ష్యంగా ఉన్నారన్నారు. ప్రభుత్వం చెప్పే మాటలకు చేసే పనులకు పొంతన లేదన్నారు. వడ్ల కొనుగోలు కేంద్రంలో వడ్ల ఎగుమతి చేయక నెలలు గడుస్తున్నా మార్కెట్ లోనే పడిగాపులు కాస్తున్నారని , మిల్లర్ల యాజమాన్యం ఒక్క లారీ దిగుమతి కోసం రోజుల తరబడి సమయం తీసుకోవడంతో లారీల కొరత ఏర్పడి వడ్ల కొనుగోలు ఆలస్యం జరుగుతుందని అన్నారు. జిల్లా రైతాంగం ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్న అధికారులు రాజకీయ నాయకులగా ప్రకటనలు ఇస్తున్నారనిన్నారు. వడ్ల కొనుగోలు జరగకపోవడంతో రైతులు వాతావరణ మార్పులతో బెంబేలెత్తుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లావ్యాప్తంగా అన్ని వడ్ల కేంద్రాలలో ఇదే పరిస్థితి నెలకొన్నదని అన్నారు. రైస్ మిల్లర్ల యాజమాన్యం వడ్ల కొనుగోలు విషయంలోతీరు మార్చుకోవాలని, లారీల కొరతను లేకుండా చూడాలని, జిల్లా యంత్రాంగం స్పందించి వడ్ల కొనుగోలును వేగవంతంగా చేపట్టాలన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. యుద్ధం నేపథ్యంలో అనేక నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి పేద, మధ్యతరగతి ప్రజలపై పడుతుంటే మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలు పెంచడం మూలంగా ప్రజలపై పెనుబరం పడుతుందన్నారు. మరోపక్క ధరల భారం నుండి ప్రజానీకం బయట పడాలంటే పొదుపు చర్యలు పాటించాలని మోదీ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.సామెల్, చంద్రమోహన్, కందుకూరి జగన్, జిల్లా కమిటీ సభ్యులు రావుల జంగయ్య, అలంపల్లి నర్సింహా, పి.అంజయ్య, ఎన్.శ్యామ్ సుందర్, సి హెచ్.బుగ్గరాములు, జంగయ్య, కిసరి నర్సిరెడ్డి, గోరెంకల నర్సింహా, నాయకులు ఎల్లేష్, ముసలయ్య, కె. శారదా, టి.నర్సింహా, వెంకన్న, శాఖ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తులను పెండింగులో ఉంచొద్దు

**- ప్రజావాణికి అధికారులు తప్పనిసరిగా హాజరవ్వాలి**

**- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి**



రంగారెడ్డి ప్రతినిధి, మే 25 (విజన్ ఆంధ్ర ) : జిల్లాలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (101) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ--37, ఇతర శాఖలు -64 , మొత్తం దరఖస్తులు 101 అందినట్లు తెలిపారు. ప్రజావాణి ఫిర్యాదులను వేగంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కిరణ్మయి (లోకల్ బాడీస్), వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలను గాలికొదిలేసిన ప్రభుత్వం

**- నిరుద్యోగుల హామీలు నీట మూటలేనా ?**

**- కాగజ్ ఘట్ గ్రామ ఉపసర్పంచ్ మైలారం శ్రీనివాస్**



ఇబ్రహీంపట్నం, మే 25 (విజన్ ఆంధ్ర ) : విద్యుతో పాటు ఆరు గ్యారంటీలను ప్రభుత్వం గాలికొదిలేసిందని, ప్రజాపాలన పేరుతో గద్దెనెక్కిన ప్రభుత్వం నిరుద్యోగులను పూర్తిగా విస్మరించిందని కాగజ్ ఘట్ గ్రామ ఉపసర్పంచ్ మైలారం శ్రీనివాస్ ఆరోపించారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... రాష్ట్రంలో నిరుద్యోగుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని, ఉద్యోగాలు, నోటిఫికేషన్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఎన్నికల ముందు ఏఐసీసీ నేతలు రాహుల్, ప్రియాంక గాంధీలను పిలిపించి తమ ప్రభుత్వం వస్తే జాబ్ నోటిఫికేషన్లు వేస్తామని, నిరుద్యోగులకు రూ.4వేల భృతి ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చిన రెండున్నర ఏండ్ల కాలంలో నిరుద్యోగ భృతి చెల్లించిన దాఖలాలు లేవన్నారు. విద్యాశాఖ వల్ల ఆ శాఖకు ఎలాంటి న్యాయం జరగడం లేదని, ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యమయ్యాయని, ఉపాధ్యాయులకు కనీసం టాయిలెట్లు కూడా లేవని, సౌకర్యాలు లేక విద్యావ్యవస్థ ప్రశ్నార్థకంగా మారిందన్నారు. నిరుద్యోగులను మోసం చేసిన ప్రభుత్వాలు నిలబడిన దాఖలాలు లేవన్నారు. ప్రభుత్వం తక్షణమే నిరుద్యోగ భృతి అందజేయాలని, జాబ్ నోటిఫికేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కూడా అమలు చేయాలన్నారు. అబద్ధపు హామీలతో ప్రజలను మభ్యపెడుతూ కాలం గడుపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాపాలన పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. విద్యార్థులకు స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రానున్న రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని ఆయన హెచ్చరించారు.

# పాలిసెట్ అడ్మిషన్ల కౌన్సిలింగ్ షెడ్యూల్ విడుదల!

చౌటకూర్ మే 25 ( విజన్ ఆంధ్ర):- మండలం శివంపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పాలిసెట్ (పాలిటెక్నిక్ 2026) ప్రవేశాలకు సంబంధించిన కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది. అర్హులైన విద్యార్థుల ధృవ పత్రాల (సర్టిఫికెట్ల) పరిశీలన ఈ నెల మే 29వ తేదీ నుండి ప్రారంభం కానున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ జి. సూర్యనారాయణ వెల్లడించారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక అధికారిక ప్రకటనను విడుదల చేస్తూ విద్యార్థులకు పలు కీలక సూచనలు చేశారు.జూన్ 1వ తేదీ వరకు సర్టిఫికెట్ల పరిశీలన

శివంపేట పాలిటెక్నిక్ కళాశాల హెల్ప్ లైన్ కేంద్రంలో మే 29న ప్రారంభం కానున్న ఈ ధృవ పత్రాల పరిశీలన ప్రక్రియ జూన్ 1వ తేదీ వరకు నిరంతరాయంగా కొనసాగుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు. పాలిసెట్-2026 ప్రవేశ పరీక్ష రాసి అర్హత సాధించిన (ర్యాంకు పొందిన) విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మే 27 నుండి 31 వరకు స్లాట్ బుకింగ్ కౌన్సిలింగ్ హాజరుకావాలనుకునే విద్యార్థులు తప్పనిసరిగా ముందస్తుగా స్లాట్ బుకింగ్ చేసుకోవాల్సి ఉంటుంది. మే 27వ




తేదీ నుండి మే 31వ తేదీ వరకు విద్యార్థులు మీ సేవ కేంద్రాలు, ఆన్లైన్ సెంటర్లు లేదా సొంత కంప్యూటర్ల ద్వారా ఆన్లైన్లో వెబ్సైట్ ఓపెన్ చేసి ఏదేని ఒక రోజును, సమయాన్ని స్లాట్ బుకింగ్ చేసుకోవాలని సూచించారు. స్లాట్ బుక్ చేసుకున్న విద్యార్థులు తమకు కేటాయించిన సమయానికి కంటే ఒక గంట ముందుగానే శివంపేట పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణానికి చేరుకోవాలని స్పష్టం చేశారు.హాజరుపరచాల్సిన ముఖ్యమైన ధృవ పత్రాలు

సర్టిఫికెట్ల పరిశీలనకు వచ్చే విద్యార్థులు ఒరిజినల్ పత్రాలతో పాటు తగినన్ని జిరాక్స్ సెట్లతో హాజరుకావాల్సి ఉంటుంది. తీసుకెళ్లాల్సిన పత్రాల వివరాలు: పాలిటెక్నిక్ హాల్ టికెట్ మరియు పాలిసెట్ 2026 ర్యాంకు కార్డు

పదవ తరగతి (ఎస్ఎస్సి ) ఉత్తీర్ణత మార్కుల మెమో మరియు టీసీ (టీసీ)

నాల్గవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదివిన స్టడీ సర్టిఫికెట్లు ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2026) సంబంధించిన కుల మరియు ఆదాయ ధృవపత్రాలు విద్యార్థి యొక్క ఆధార్ కార్డ్

ఈడబ్ల్యుఎస్ (ఈడబ్ల్యుఎస్) కోటా: ఓసీ (ఓసీ) అభ్యర్థులు ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్ కింద దరఖాస్తు చేసుకున్నట్లయితే ఈడబ్ల్యుఎస్ మరియు ఆదాయ ధృవ పత్రాలు సమర్పించాలి.

ఇతర రాష్ట్రాల విద్యార్థులు: అభ్యర్థులు వేరే రాష్ట్రాల్లో చదువుకున్నట్లయితే, వారి తల్లిదండ్రులకు సంబంధించిన 10 సంవత్సరాల నివాస ధృవపత్రాన్ని (=వంఱుఎవఎవ జవతీటఱ- ఛ్వ) కచ్చితంగా అందజేయాలని ప్రిన్సిపాల్ జి. సూర్యనారాయణ స్పష్టం చేశారు



## మహిళ సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్

### -- పొట్లపల్లి శ్రీధర్ రావు

స్టేషన్ ఘన్‌పూర్, మే 25, (విజన్ ఆంధ్ర): మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళ సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్లు చిల్పూరుగుట్ట దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు అన్నారు. సోమవారం చిల్పూరు మండలంలోని తీగల తండాలో పది లక్షల వ్యయంతో నిర్మిస్తున్న మహిళ సమాఖ్య భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం మండల నేతలతో కలిసి శ్రీధర్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి సారధ్యంలో ఎంపి కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు పెడుతుందని అన్నారు. మహిళలకు కొంత ఆర్థిక భారం తగ్గించాలని మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో తీగలతండ సర్పంచ్ సాంబరాజు, దేశాయితండ సర్పంచ్ వెంకటేష్, కాంగ్రెస్ నేతలు చిర్ర నాగరాజు గౌడ్, గడ్డమీది సురేష్, పేరాల సుధాకర్, వేముల వెంకటేశ్వర్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ పౌష్టికాహారం అందించడమే లక్ష్యం

### - ఆష్టా సర్పంచ్ రావుల లావణ్య-శ్రీనివాస్

ముధోల్, మే 25,విజన్ ఆంధ్ర. అంగన్వాడీల ద్వారా తల్లి, బిడ్డకు సంపూర్ణ పౌష్టికాహారం అందించే లక్ష్యమని ఆష్టా సర్పంచ్ రావుల లావణ్యశ్రీనివాస్ పేర్కొన్నారు. ముధోల్ మండలం ఆష్టా గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా అంగన్వాడి కేంద్రంలో తయారుచేసిన వంటకాలను బాలింతలకు, పిల్లలకు పోషకాహారాలను గ్రామ సర్పంచ్ రావుల లావణ్య ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో న్యూట్రిషన్ అవగాహన ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గంగాధర్, అంగన్వాడీ టీచర్స్ దమయంతి, సంగీత, దేవిక, అంగన్వాడి ఆయా సుజాత, విడిసి ప్రెసిడెంట్ కనకాపురం ముత్యం తదితరులు పాల్గొన్నారు.

## ఉర్దూ ఫస్ట్ లాంగ్వేజ్ విద్యార్థులకు అడ్మిషన్ నిరాకరించద్దు...

### ఆప్ నాయకుడు జునైద్ అహ్మద్ ఖలీల్..

బోధన్, మే 25 (విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణంలోని శక్కర్‌నగర్‌లో గల మధుమలాంచ హైస్కూల్‌లో ఉర్దూను ఫస్ట్ లాంగ్వేజ్ గా తీసుకోవాలనుకునే విద్యార్థులకు అడ్మిషన్ ఇవ్వకుండా ఇతర భాషలను తీసుకోవాలని ఒత్తిడి చేయడం తగదని ఆమ్ ఆద్మీ పార్టీ సీనియర్ నాయకుడు జునైద్ అహ్మద్ ఖలీల్ పేర్కొన్నారు. ఉర్దూ మాట్లాడే విద్యార్థులు భాషాపరమైన మైనారిటీలకు చెందినవారని, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 29(1) ప్రకారం తమ భాషను పరిరక్షించుకునే హక్కు ఉందని, ఆర్టికల్ 30(1) ప్రకారం విద్యా హక్కులు రక్షించబడినవని తెలిపారు. ఉర్దూ టీచర్ లేరనే కారణంతో విద్యార్థులను బలవంతంగా ఇతర సబ్జెక్ట్ తీసుకోవాలని ఒత్తిడి చేయడం సరైంది కాదన్నారు. ఈ విషయంపై సోమవారం బోధన్ ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం



అందజేశారు. ఉర్దూను ఫస్ట్ లాంగ్వేజ్‌గా తీసుకునే విద్యార్థులకు వెంటనే అడ్మిషన్ కల్పించాలని, ఇతర భాషలను బలవంతంగా ఎంపిక చేయించకూడదని, అవసరమైతే ఉర్దూ ఉపాధ్యాయుడిని నియమించాలని అధికారులను కోరారు. ఈ అంశంపై జిల్లా విద్యాశాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ తక్షణ చర్యలు తీసుకుని విద్యార్థుల భాషా హక్కులను పరిరక్షించాలని ఆయన అన్నారు.

## రైతు సంక్షేమానికి ప్రభుత్వం అండగా ఉంటుంది: ఎమ్మెల్యే కాలే యాదయ్య

చేవెళ్ల, మే 25 (విజన్ ఆంధ్ర): రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించి వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. సోమవారం చేవెళ్ల మండల పరిధిలోని ముడిమ్యాల్ గ్రామ పిఏసిఎస్ సొసైటీలో రైతులకు జనుము విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్రంలోనే తొలిసారిగా జనుము విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన నియోజకవర్గం చేవెళ్లేనని తెలిపారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించి అధిక దిగుబడులు సాధించాలని రైతులకు సూచించారు. ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. జనుము విత్తనాల పూర్తి ధర క్వింటాకు రూ.15,550 కాగా, 50 శాతం సబ్సిడీతో రైతులు రూ.7,775 మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. 40 కిలోల జనుము విత్తనాల బస్తాకు రైతు వాటాగా రూ.3,110 చెల్లించాలని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర



పొల్యూషన్ బోర్డ్ సభ్యులు చింపుల సత్యనారాయణ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు బండారి ఆగిరెడ్డి, ముడిమ్యాల్, చేవెళ్ల సొసైటీ చైర్మన్లు గోనె ప్రతాప్ రెడ్డి, దేవర వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎర్ర మల్లేష్, సర్పంచ్ గౌడిచెర్ల శ్రీనివాస్, ఉప సర్పంచ్ గోనె జంగారెడ్డి, సొసైటీ డైరెక్టర్ పడాల రాములు, కేసారం నరేందర్, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, కేసారం శ్రీనివాస్, పార్టీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, నాయకులు గోనె శ్రీనివాస్ రెడ్డి, రామ్ రెడ్డి, రవీందర్ రెడ్డి, టేకులపల్లి శ్రీనివాస్, వ్యవసాయ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలి

### - రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

### - జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మహిళా వారోత్సవాలు

రంగారెడ్డి ప్రతినిధి, మే 25 (విజన్ ఆంధ్ర ) : పౌష్టికాహారం తీసుకుంటే అనారోగ్యం బారినపడకుండా మనల్ని మనం కాపాడుకోవచ్చని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రక్రియలో భాగంగా సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయ ఆవరణలో మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా వారోత్సవాలులో న్యూట్రిషన్ మిషన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయితో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పోషకాహార మేళ లో భాగంగా ఏర్పాటు చేసిన స్టాల్ లో జిల్లాలోని వివిధ ప్రాజెక్టుల నుండి ప్రదర్శించిన పలు పదార్థాలను రుచి చూసి చాలా బాగున్నాయని తెలిపారు. అంగన్వాడీ ద్వారా గర్భిణులకు ఈ విధమైన పౌష్టికారాన్ని అందించాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మార్చి 6వ తేదీ నుండి ప్రారంభమైన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల



కార్యాచరణ ప్రక్రియలో ఇప్పటి వరకు ప్రతి వారం ఒక్కో థీమ్ తో కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, ఇప్పటి వరకు నిర్వహించిన థీమ్ లను కింది స్థాయి నుండి పై అధికారి వరకు అందరూ సమర్థవంతంగా పని చేసి విజయవంతం చేయడం జరిగిందన్నారు. అదే విధంగా నేటి (సోమవారం) నుండి ప్రారంభమయిన మహిళా వారోత్సవాలను కూడా అందరూ సమిష్టిగా పని చేసి విజయవంతం చేయాలని సూచించారు. మనం నాణ్యమైన ఆహారం తీసుకోవడం ద్వారా వ్యాధుల బారినపడకుండా మనల్ని మనం కాపాడుకోగలుగుతామని అన్నారు. సేంద్రీయ పద్ధతిలో పండించిన ఆహారాన్ని తీసుకోవాలని అన్నారు. అంగన్వాడి టీచర్లు గ్రామీణస్థాయి మహిళలకు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాల పై అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రభుత్వం గర్భిణీ మహిళలకు, శిశు సంక్షేమం కోసం అంగన్వాడీ ద్వారా పలు పోషక విలువలు కలిగిన బలవర్ధకమైన ఆహారాన్ని అందిస్తుంది. పోషకాహార మేళ ను ప్రజలకు, అధికారులకు ఒక అవగాహన కల్పించడం కోసం నిర్వహించడం జరిగిందని అన్నారు. అదనపు కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ.. మన శరీరం మనం ఉన్నంత వరకు ఉంటుంది. అందుచేత మనం మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవాలని, నాణ్యమైన ఆహారాన్ని తీసుకోవాలని, తద్వారా మనకు ఏవిధమైన వ్యాధులు దరి చేరకుండా ఉంటామని అన్నారు. మహిళా వారోత్సవాలలో భాగంగా న్యూట్రిషన్ ఫుడ్ ఎగ్జిబిషన్, అంగన్వాడీ లబ్ధిదారులు, తల్లితండ్రుల చేత వంటలపోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు న్యూట్రిషన్ ఫుడ్ పైన అవగాహన కలిగిస్తూ స్టాల్స్ నందు తృణధాన్యాలు, పప్పు ధాన్యాలు, కూరగాయలు మరియు పండ్లుకు సంబంధించిన ఆహార పదార్థాలను స్టాల్ లో ప్రదర్శనకు పెట్టడం జరిగింది. జంక్ ఫుడ్ యొక్క దుష్ప్రభావాలు మరియు న్యూట్రిషన్ ఫుడ్ యొక్క లాభాలను వివరిస్తూ చాట్స్ ని ప్రదర్శించడం జరిగింది. హెల్త్ డిపార్ట్మెంట్ వారి సహకారంతో గర్భిణి బాలింతలు మరియు కిశోర బాలికలకు రక్త హీనత పరీక్షలు నిర్వహించడం జరిగినది. గర్భిణి బాలింతలకు ఐరన్ ఫోలిక్ ఆసిడ్ మాత్రలు, వంటల పోటీలలో గెలుపొందిన వారికి కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శారద, పిడి డిఆర్డిఓ/డిడబ్ల్యూఓ శ్రీలత, సిపిఓ సౌమ్య, జీఎం శ్రీలక్ష్మి, డిప్యూటీ డైరెక్టర్ అనిత, పిడి మెప్మా, సిడిపిఓ శాంతికుమారి, 7 ప్రాజెక్టుల సిడిపిఓలు, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వాడ బలిజ 26వ ఆవిర్భావ దినోత్సవం

## -జెండా ఎగరవేసిన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు దర్ర దామోదర్

వెంకటాపురం మే25 (విజన్ ఆంధ్ర ): వెంకటాపురం మండల పరిధిలోని వి ఆర్ కే పురం లో వాడ బలిజ 26వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు దర్ర దామోదర్ జెండా ఎగరవేసి తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ 26వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాడబలిజ కులస్తులు అందరూ ఐక్యంగా ఉండాలని 2001 సంవత్సరంలో మన కుల పెద్దలు మేధావులు సీనియర్ నాయకులు మనకంటూ ఒక సంఘం ఉండాలని నిర్ణయించుకొని 2001 సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి కలిసి మన సంఘ రిజిస్ట్రేషన్ 2001 మే నెల 17వ తారీఖు నాడు సమర్పించడం జరిగినది. మే నెల 25వ తారీఖు మన సంఘం రిజిస్ట్రేషన్ చేస్తూ ఆదేశాలు జారీ చేయడంతో ప్రతి సంవత్సరం మే నెల 25వ తారీకు నాడు ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటున్నాం. కావున తెలంగాణ రాష్ట్రంలోని వాడ బలిజ యువకులు యువత అందరూ ముందుకు వచ్చి అందరూ కలిసికట్టుగా సంఘం ఎదుగుదల కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో

భద్రాద్రి భద్రాద్రి జిల్లా అధ్యక్షులు తోట ప్రశాంత్, కొప్పుల మల్లికార్జున్, బద్ది ఆదినారాయణ, బొగట విజయ్, బొగట పవన్, సనగుండ వెంకన్న, ఎస్ వెంకటేశ్వర్లు, సనగుండ పోతురాజు, రానబోయిన నాగేంద్రబాబు, టేకుల దామోదర్, నరేష్ సతీషు, నాగార్జున, శ్రీను, నాగేష్, అంజయ్య, రామారావు, లీల నవీన్, రాజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ సరస్వతి అంత్య పుష్కరాల్లో కానరాని భక్త జనం..!



## అభివృద్ధి పనులతో కోట్ల రూపాయలు దుర్వినియోగమేనా..?

## అసంపూర్తి పనులే..! భక్తులకు దర్శనం..!

మహాదేవపూర్ మే 25 (విజన్ ఆంధ్ర) జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల్ కాలేశ్వరం గ్రామంలోని శ్రీ సరస్వతి అంత్య పుష్కరాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నయి కొన్ని పనులు మాత్రం లోటు పాట్లు ఉన్నయని, భక్తులు లేక రోడ్లు నిర్మానుషంగా మారాయి, శ్రీ కాలేశ్వర క్షేత్రానికి గత సంవత్సరం సరస్వతి పుష్కరాలకు సుమారు 35 కోట్లు అభివృద్ధి కి కేటాయించరు, పుష్కరాలకు 30 లక్షల మంది భక్తులు వచ్చారని ఈసారి సరస్వతి అంత్య పుష్కరాలకు సుమారు 40 లక్షల మంది భక్తులు వస్తారని అంచనా వేసిన అధికారులు ఐదు రోజులు పుష్కరాలు పుష్కరించుకున్న కనీసం 40,000 మంది భక్తులు కూడా రాలేదని, భక్తులకు సౌకర్యార్థం సుమారు 30 కోట్లు వెక్షించడం ప్రభుత్వ ఖజానాని దుర్వినియోగం చేయడమే, కాళేశ్వరం అభివృద్ధి పనులు కూడా అసంపూర్తిగానే మారాయని భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాట్లు అంత్య పుష్కరాలోపే పూర్తి చేయాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆదేశాల మేరకు ప్రత్యేక చొరవ తీసుకొని జిల్లా కలెక్టర్ జిల్లా అధికార యంత్రాంగం అంత్యపుష్కలాలను నిర్వహించారు పనులు మాత్రం అనుకున్న సమయానికి కొన్ని కాకపోవడంతో తాత్కాలికంగా పనులు నిర్వహించి చేతులు దులుపుకున్నారని సరస్వతి అంత్య పుష్కరానికి వచ్చే భక్తులకు అన్ని వసతులు కల్పించామని ప్రభుత్వం వంచన చేసిందని వచ్చే భక్తుల కన్నా విఐపి లకు అధికారులకు పీఠాధిపతులకు మాత్రమే ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని భక్తులకు మాత్రం నామమాత్రమే వసతులు కల్పించాలని భక్తులు ఆరోపిస్తున్నారు ముందు చూపు లేకుండా ప్రభుత్వ ఖజానాని దుర్వినియోగం చేస్తున్నారని అభివృద్ధి పేరుతో ప్రజల రక్తాన్ని పీడిస్తున్నారని ప్రభుత్వ ధనాన్ని కుల్లగొట్టడమే ఈ కాళేశ్వర అభివృద్ధి అని శ్రీ కాళేశ్వర క్షేత్రానికి విచ్చేసిన భక్తులు ఆరోపిస్తున్నారు

## ధాన్యం మొక్కజొన్నల కొనుగోళ్లను వేగవంతం చేయాలని ప్రజావాణిలో వినతి

### - వాతావరణంలో మార్పులు వస్తున్నాయి రైతులు నష్టపోతారు

### - బిఆర్ఎస్ నాయకులు అయిలేని మల్లికార్జున్ రెడ్డి

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మే 25: హుస్నాబాద్ నియోజకవర్గంలోని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం మరియు మొక్క జొన్నలను వెంటనే కొనుగోళ్లను వేగవంతం చెయాలని కోరుతూ స్థానిక బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం రోజున ప్రజా వాణి అధికారులకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ధాన్యం మొక్క జొన్నల కొనుగోళ్ళను వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలని అధికారులను కోరారు. అనంతరం హుస్నాబాద్ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు అయిలేని మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం కొనుగోళ్లు వేగవంతం లేక ధాన్యం మరియు మొక్క జొన్నలు అమ్ముకునే రైతులు రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల్లోనే కాలం గడుపాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి దాదాపు నెలన్నర రోజులు గడిచిపోయిశీదని కొనుగోలు కేంద్రాలల్లో ఇంకా దాదాపు ముప్పై శాతం ధాన్యం మొక్క జొన్నలు కొనుగోలు కేంద్రాల్లోనే ఉన్నాయన్నారు. వాతావరణ పరిస్థితిలో మార్పులు వస్తున్నాయని,దాని వలన అకాల వర్షాల వలన రైతులు కష్టపడి పండించిన పంటలతో రైతులు నష్టపోతారని కాబట్టి వెంటనే కొనుగోళ్లను వేగవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ తరుపున ప్రభుత్వన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అయిలేని గాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## ఝరాసంగంలో గాలివాన బీభత్సం

### - చెట్లు నేలకొరిగి వాహనాలు ధ్వంసం

### - మామిడి రైతులకు తీవ్ర నష్టం

జహీరాబాద్ మే 25 (విజన్ఆంధ్ర) : ఝరాసంగం మండలంలో సోమవారం మధ్యాహ్నం గాలివానతో కూడిన భారీ వర్షం బీభత్సం సృష్టించింది. ఈదురుగాలుల ప్రభావంతో పలుచోట్ల చెట్లు నేలకొరిగి, వాహనాలపై విరిగిపడటంతో నష్టం సంభవించింది. ఉదయం నుంచే మండలంలో ఎండ తీవ్రత అధికంగా ఉండగా, సుమారు 41 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. మధ్యాహ్నం ఒక్కసారిగా వాతావరణం మారి ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం ప్రారంభమైంది. బర్దిపూర్, ఎల్గోయి, చిల్కేపల్లి, కుప్పానగర్, మచునూర్, కృష్ణాపూర్, బొప్పనపల్లి, జీర్లపల్లి, ఏడాకులపల్లి, సిద్ధాపూర్, దేవరంపల్లి తదితర గ్రామాల్లో భారీ వర్షం కురిసింది. ఈదురుగాలుల ధాటికి ఝరాసంగం ప్రధాన రహదారిపై చెట్లు విరిగి పడటంతో కొంతసేపు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎంపీడీవో కార్యాలయం, పోలీస్ స్టేషన్ ఆవరణలో పార్క్ చేసిన కార్లపై కూడా చెట్లు విరిగిపడటంతో వాహనాలు ధ్వంసమయ్యాయి. భారీ వర్షంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడటంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. అయితే వడగండ్లు, గాలివాన కారణంగా మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయినట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# మానవ సేవే మాధవ సేవ

## అన్నపూర్ణ స్వచ్ఛంధ సేవ సంస్థ ఆధ్వర్యంలో 701వ రోజు అన్నదానం..

వేములవాడ మే 25 (విజన్ ఆంధ్ర ) ప్రసిద్ధ పుణ్యక్షేత్రం దక్షణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయ ఆవరణలో నిత్యం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా 701వ రోజు సందర్భంగా సౌజన్య గారి జన్మదినాన్ని పురస్కరించుకొని వారి అభిమాని అందించిన సహాయంతో మరియు శాశ్వత దాతలు నాగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు(భాను ఏజెన్సీస్)వారి మరియు సంవత్సర దాతలు తోట లక్ష్మి, కూరగాయల మధు మమత దంపతుల, సహకారాలతో ఈ రోజు వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఆవరణలో ఉన్న మరియు పట్టణ పరిసర ప్రాంతాలలో ఉన్న అన్నార్తులకు యాచకులకు భోజనం ప్యాకెట్లు అందించడం జరిగిందని అన్నపూర్ణ స్వచ్ఛంధ సేవ సంస్థ నిర్వాహకులు తోట లహరి అన్నారు, అనంతరం వారు మాట్లాడుతూ ట్రస్ట్ తరుపున నిర్వహిస్తున్న సేవ కార్యక్రమాలకు గానూ మీ వంతు సహయ సహకారాలు అందించాలనుకునేవారు ట్రస్ట నెంబర్ 8919376459,ను సంప్రదించాల్సిశీదిగా కోరారు, ఇట్టి సేవ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తోట లహరి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఏబీవీపీ ఉమ్మడి మెదక్ జిల్లా కన్వీనర్ గా సావుల ఆదిత్య

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మే 25 : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ కరీంనగర్ లో ఈ నెల 22, 23 మరియు 24 తేదీలలో నిర్వహించిన ఏబీవీపీ తెలంగాణ ప్రాంత అభ్యాసవర్గలో హుస్నాబాద్ ప్రాంత వాసి అయిన సిద్దిపేట జిల్లా కన్వీనర్ సావుల ఆదిత్యని మెదక్ విభాగ్ (ఉమ్మడి మెదక్ జిల్లా) కన్వీనర్ గా నియమి తులైయారు. ఈ సందర్భంగా ఏబీవీపీ ఉమ్మడి మెదక్ జిల్లా కన్వీనర్ సావుల ఆదిత్య మాట్లాడుతూ జాతీయ పునర్నిర్మాణం లక్ష్యంగా, సమాజ సేవ చేస్తూ సమాజ హితంకోసం పనిచేసే ఈ క్రమంలో విద్యారంగ సమస్యల పరిష్కారంకై విద్యార్థుల్లో దేశభక్తిని జాతీయ భావనని పెంపొందించడానికి గత 77 సంవత్సరాలుగా కృషి చేస్తున్న ఏబీవీపీలో కార్యకర్తగా పనిచేయడమే అదృష్టమని అనేకమంది ఎదురుచూస్తున్న కార్యక్రమంలో ఒక్కొక్కటిగా పరిషత్ అప్పగించిన బాధ్యతలు నిర్వహిస్తూ నగర కార్యదర్శి నుండి ఈరోజు ఉమ్మడి మెదక్ జిల్లా (విభాగ్) కన్వీనర్ గా బాధ్యతలు నిర్వహిం చడానికి అవకాశం ఇచ్చినటువంటి రాష్ట్ర శాఖకు విద్యార్థి పరిషత్ పెద్దలందరికీ ధన్యవాదాలు తెలిపారు. అలాగే నాకు అప్పగించిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వహించి భరతమాత సేవలో భాగమావుతానని తెలిపారు.

## సహకార సంఘాల ఎన్నికలు నామినేషన్ పద్ధతిలో కాకుండా ప్రత్యక్షంగా నిర్వహించాలి

భువనగిరి మే 25(విజన్ ఆంధ్ర): రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘాల ఎన్నికలు నామినేటెడ్ పద్ధతిలో కాకుండా ప్రత్యక్షంగా నిర్వహించాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య అన్నారు. సోమవారం సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా ముఖ్యుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ,సహకార సంఘాలు ఎన్నికలు నామినేటెడ్ పద్ధతిలో నిర్వహించడం అనేది ప్రజాస్వామికమని తమ పార్టీ కార్యకర్తలను సొంత మనుషులను నామినేటెడ్ పద్ధతిలో నియమించడం రాజకీయ పునరావసం కోసమే ఈ పని చేస్తున్నారని వీటిని సంపాదన మార్గాలుగా చూస్తున్నారని వెంటనే సహకార సంఘాల ఎన్నికలు నామినేటెడ్ పద్ధతిలో కాకుండా ప్రత్యక్షంగా నిర్వహించాలని, రాష్ట్రంలో కోటి మంది కార్మికులు కనీస వేతనం నిర్ణయించలేదని ప్రభుత్వం యజమానుల పక్షం వహిస్తుందని మారిన అవసరాలు పెరిగిన ధరలు లెక్కలోకి తీసుకోకుండా ఉత్తర భారత దేశంలో కార్మికుల పోరాటాలను చూసి ఆదరాబాదరాగా ఇక్కడ కార్మికులను భ్రమల్లో పెట్టడానికి కనీస వేతనం ప్రకటించారని వెంటనే కనీస వేతనం 26,000 నిర్ణయించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ పై వచ్చిన ఆరోపణల విషయంలో పత్రికల మీద మీడియా సంస్థల మీద ఇతర రాజకీయ నాయకుల మీద బండి సంజయ్ పరువు నష్టం దావా వేస్తున్నట్లు సమాచారం బయటకు వస్తుందని బిజెపి నాయకత్వంలో అసహానానికి నిదర్శనంగా ఉ ందని రాజకీయంగా సమాధానం చెప్పుకోలేక బెదిరింపులకు పాల్పడడం ఏమిటని వారు ప్రశ్నించారు జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికి అనేక వడ్ల కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నేలపైనే ఉందని లారీల నిర్లక్ష్యంతో ప్రభుత్వం స్పందించకపోవడంతో అకాల వర్షం వస్తే వేల క్వింటాళ్ల ధాన్యం నేలపాలవుతుందని వెంటనే కొనుగోలు కేంద్రాల వద్ద తూకాలు వేగవంతం చేయాలనిడిమాండ్ చేశారు. వీరితోపాటు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరు బాలరాజు, కల్లూరి మల్లేశం ,దాసరి పాండు జిల్లా కమిటీ సభ్యులు సిరిపంగి స్వామి, బొద్దుపల్లి వెంకటేష్ ,దయ్యాల నరసింహ ,ఎంఏ ఇక్బాల్, గడ్డం వెంకటేష్, వనం ఉపేందర్ ప్రజాసంఘాల నాయకులు ఈర్లపల్లి ముత్యాలు ,లావుడియా రాజు ,గంటపాక శివ తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి ఆదర్శం మన మహిళలు

**- ఒకేరోజు 8 వేల ఇందిరా స్త్రీ శక్తి భవనాల నిర్మాణం**

**- త్వరలోనే ఇందిరా మహిళా శక్తి కార్పొరేట్ సూపర్ బజార్లు, లాజిస్టిక్ హబ్లు, గోదాములు, రైస్ మిల్లులు**

**- సచివాలయం నుంచి వర్చువల్ గా శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి**

2034 నాటికి కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేస్తామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మహిళా శక్తిని దేశానికి ఆదర్శంగా నిలబెట్టడమే ప్రజా ప్రభుత్వ సంకల్పమని అన్నారు. 'మహిళలు ఆర్థికంగా నిలబడితే కుటుంబం నిలబడుతుంది, కుటుంబం నిలబడితే గ్రామం బలపడుతుంది, గ్రామం బలపడితే తెలంగాణ అభివృద్ధి చెందుతుంది..' అన్నారు. మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీ రుణాల పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు.

ఇప్పటివరకు ప్రజా ప్రభుత్వం మహిళా సంఘాలకు రూ.60,472 కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాలు అందించిందని, వడ్డీ లేని రుణాలకు ఇప్పటికే రూ.1,390 కోట్లను చెల్లించిందన్నారు. మహిళా సంఘాలు ఇకపై చిన్నచిన్న ఉపాధి కార్యక్రమాలకే పరిమితం కాకుండా పెద్ద వ్యాపారాల్లోకి రావాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. రైస్ మిల్లులు, మండల స్థాయిలో గోదాములు, లాజిస్టిక్ పార్కులు నిర్మించుకోవాలని సూచించారు. వాటికి అవసరమైన చోట భూములను కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. అవసరమైతే 100 ఎకరాల వరకు భూములు ఇవ్వడానికి సిద్ధమని అన్నారు.

ధాన్యం కొనుగోలు, నిల్వ, మిల్లింగ్ వ్యవస్థలో మహిళా సంఘాల పాత్ర పెరగాలని సీఎం అన్నారు. సంఘాలే వడ్లు కొనుగోలు చేసి, బియ్యం ప్రభుత్వానికి అందించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆడబిడ్డలు ప్రతి గింజకు జవాబుదారులుగా ఉంటారని, వారి చేతుల్లోకి ఈ వ్యవస్థ వెళ్తే పారదర్శకత, బాధ్యత మరింత పెరుగుతుందన్నారు.

మహిళా సంఘాల ఆధ్వర్యంలో కార్పొరేట్ తరహాలో మహిళా శక్తి సూపర్ బజార్లు నెలకొల్పాలని ముఖ్యమంత్రి సూచించారు. డీమార్ట్, బిగ్‌బజార్‌లకు పోటీగా ఉండేలా అద్భుతమైన మహిళా శక్తి సూపర్ బజార్లు ఏర్పాటు చేయాలని అన్నారు. పట్టణాల్లో సూపర్ బజార్ల ఏర్పాటుకు తక్కువ ధరకు స్థలాలను లీజుకు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. నాణ్యమైన వస్తువులు ప్రజలకు అందుబాటులోకి రావాలి, రైతుల ఉత్పత్తులకు మార్కెట్ దొరకాలి, మహిళా సంఘాలకు ఆదాయం రావాలి అన్నదే ఈ ఆలోచన వెనుక ఉన్న లక్ష్యమని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా మహిళా శక్తి సూపర్ బజార్లలో వాటాదారుగా ఉంటుందని, రైతులు పండించే మంచి పంటలు, ఆర్గానిక్ ఉత్పత్తులు, నిత్యావసర సరుకులు వీటి ద్వారా వినియోగదారులకు చేరేలా చూడాలని అన్నారు. గ్రామీణ ఉత్పత్తులకు మంచి మార్కెట్ లభిస్తే రైతులకు మేలు జరుగుతుందని, వినియోగదారునికీ నాణ్యమైన వస్తువు, మహిళా సంఘాలకూ ఆదాయం లభిస్తుందని చెప్పారు.

సోమవారం సచివాలయం వేదికగా రాష్ట్రంలో నిర్మిస్తున్న 8 వేల ఇందిరా గాంధీ స్త్రీ శక్తి భవనాల నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ప్రజాపాలన-–ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాల సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టారు. మహిళలను ఆర్థికంగా నిలబెట్టే దిశగా ఇది చారిత్రక కార్యక్రమమని సీఎం అన్నారు. అదే వేదికపై చిలకపచ్చ రంగులో ఉన్న ఇందిరమ్మ చీరల నాలుగు కొత్త డిజైన్లను కూడా సీఎం ఆవిష్కరించారు. సీఎంతో పాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు సీతక్క, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాజ్య సభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు హర్కార వేణు గోపాల్, మహిళా కమిషన్ చైర్పర్సన్ గద్వాల్ విజయ లక్ష్మి, ఎంఎల్ ఏలు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, ఆయా విభాగాల ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఒకే రోజు, ఒకే సమయంలో 8 వేల భవనాలకు శంకుస్థాపన చేయడం దేశంలోనే సంచలన నిర్ణయమని సీఎం అన్నారు. మహిళా సంఘాలకు సొంత భవనాలు ఉండటం అంటే కేవలం సమావేశాల స్థలం ఇవ్వటం కాదని, వారి ఆర్థిక కార్యకలాపాలకు, శిక్షణకు, వ్యాపార ప్రణాళికలకు శాశ్వత వేదికను నిర్మించడమని చెప్పారు. తెలంగాణ ఆడబిడ్డల ఆశీర్వాదంతో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం మహిళా శక్తిని దేశానికి ఆదర్శంగా నిలబెట్టాలన్న సంకల్పంతో ముందుకు సాగుతోందని అన్నారు.

మహిళా అభ్యున్నతే రాష్ట్ర అభివృద్ధికి మార్గమని భావించి ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. తమ ప్రభుత్వం బాధ్యతలు చేపట్టిన రెండు రోజుల్లోనే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించామని గుర్తు చేశారు. ఇప్పటివరకు ఈ పథకంలో ఆర్టీసీకి రూ.10 వేల కోట్ల వరకు చెల్లించిందని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అవసరం లేదని కొందరు రెచ్చగొట్టారని, ఈ పథకాన్ని అడ్డుకునేందుకు కుట్రలు చేశారని విమర్శించారు. మహిళల ప్రయోజనాల విషయంలో ప్రభుత్వం వెనక్కి తగ్గలేదని, ఆ కుట్రలను తిప్పికొట్టి ఉచిత ప్రయాణాన్ని కొనసాగించిందని అన్నారు.

మహిళలను బస్సులను యజమానులుగా మార్చాలన్న ఆలోచనతో మహిళా సంఘాల ద్వారా 1000 బస్సులు కొనుగోలు చేయించి, వాటిని ఆర్టీసీకి అద్దెకు ఇచ్చే ప్రణాళికను అమలు చేసినట్లు చెప్పారు. ఇందులో భాగంగా జూన్ 5న పరేడ్ గ్రౌండ్‌లో 553 బస్సులను ప్రారంభించనున్నట్లు తెలిపారు.

సోలార్ ఎనర్జీ అనగానే అదానీ, అంబానీ వంటి పెద్ద సంస్థలే గుర్తుకు వచ్చే పరిస్థితి మారిపోతుందని, రాష్ట్ర ప్రభుత్వం 1000 మెగావాట్ల సోలార్ ఎనర్జీ ప్లాంట్లను మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేయించేందుకు చర్యలు తీసుకుంటోందన్నారు. రిలయన్స్ వంటి సంస్థలు నిర్వహించే పెట్రోల్ బంకుల వ్యాపారంలోనూ సంఘాలను భాగస్వాములుగా చేస్తున్నామని సీఎం వెల్లడించారు. జిల్లా కేంద్రాల్లో, ముఖ్యమైన ప్రాంతాల్లో మహిళా సంఘాల ఆధ్వర్యంలో పెట్రోల్ బంకులు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్?లో పలు జిల్లాల సమాఖ్యలతో ముఖ్యమంత్రి ముఖాముఖి మాట్లాడారు. నారాయణపేట మహిళా సమాఖ్య సభ్యులు పెట్రోల్ బంక్ ద్వారా తాము ఇప్పటివరకు దాదాపు 27 లక్షల సంపాదించామంటూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. సీఎం వారిని ప్రత్యేకంగా అభినందించారు. మహిళా సంఘాలు చేపడుతున్న కొన్ని వ్యాపారాల్లో నెలకు రూ.4 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు ఆదాయం పొందుతున్నాయని అన్నారు.

ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా బకాయి లేకుండా బ్యాంకులకు వందకు వంద శాతం రీపేమెంట్ చేసిన నిర్మల్ జిల్లా సమాఖ్య పరిధిలోని సంఘాలను సీఎం ప్రత్యేకంగా అభినందించారు. మెయిన్ రోడ్డులో వారికి పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసే స్థలాన్ని కేటాయించాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ ను సీఎం ఆదేశించారు. రాష్ట్రంలోని మహిళా సంఘాలు ప్రతి రూపాయిని నిజాయితీగా తిరిగి చెల్లిస్తూ ముందుకు సాగుతున్నారని ప్రశంసించారు. పెద్ద వ్యాపారులు, పెద్ద సంస్థలు బ్యాంకుల నుంచి వేల కోట్ల రూపాయల అప్పులు తీసుకుని ఎగ్గొట్టి పారిపోయిన ఉదాహరణలు ఉన్నాయని, కానీ ఇక్కడి మహిళా సంఘాలు ఆర్థిక క్రమశిక్షణలో వారికి గుణపాఠం నేర్పుతున్నాయని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఆడబిడ్డలకు సారె లాగా ఇందిరమ్మ చీరలు అందజేస్తోందని సీఎం అన్నారు. గతంలో ఇచ్చిన చీరలు నాణ్యత లేక పంట పొలాల్లో పిట్టలను తరిమేందుకు ఉపయోగించారనే విమర్శలు వచ్చాయని గుర్తుచేశారు. కానీ ఇప్పుడు ఇందిరమ్మ చీరలతో ఆడబిడ్డలు పాలపిట్టల్లా కనిపిస్తున్నారని అన్నారు. పట్టణ ప్రాంతాల్లో కూడా ఇందిరమ్మ చీరలను పంపిణీ చేస్తామని, ఈసారి చిలుకపచ్చ రంగులో కొత్త డిజైన్ చీరలు ఇవ్వబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, పంచాయతీరాజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం. దాన కిశోర్, ఎండోమెంట్స్ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, మహిళా, శిశు అభివృద్ధి శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, సెర్ప్ సీఈఓ దివ్య, మహిళా శిశు అభివృద్ధి శాఖ డైరెక్టర్ శృతి ఓజా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.